RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers



# గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని



రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.×బిబుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

మిగతా 2లో

# తెలంగాణలో ప్రైవేటు సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్, ఆయిల్ పామ్ సాగు విస్తరణ

## సీఎం రేవంత్ తో గోద్రేజ్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్ తెలంగాణలో ప్రైవేటు సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్, ఆయిల్ పామ్ సాగు విస్తరణ తదితర అంశాలపై గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో చర్చించారు. రాష్ట్రంలో మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు నివేదికను అందించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో ముఖ్యమంత్రి తో గోద్రేజ్ గ్రూపు సంస్థల కార్పొరేట్ అఫైర్స్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి, ఆగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగత నియోగి భేటీ అయ్యారు.



ఖమ్మం జిల్లాలో ? 300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ఉపాధి కల్పించనున్నట్టు ప్రతినిధులు వివరించారు. ఇందులో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, పరిశోధన ? అభివృద్ధి కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

# హరీష్ రావు కొత్త రాజ్యాంగం రాస్తున్నాడా..?

**మూడేళ్లు మంత్రిగా ఉండి కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు**
**మూడు నెలలు మంత్రి ఎట్లా అవుతారు.. ఎట్లా ఇస్తారు..?**
**కాంగ్రెస్ పార్టీ లో చేరు**
**నిపుణులతో చర్చించి పార్టీ నిర్ణయిస్తుందిలి**
**హరీష్ రావు ను ప్రశ్నించిన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి**

హైద్రాబాద్ జులై 8 ;హరీష్ రావు మూడేళ్లు మంత్రిగా ఉండి కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు ఇప్పుడు మూడు నెలలు మంత్రి అంటున్నావు..

పదేళ్లుపరిపాలించి ..న్న.మూడేళ్లు ఇరిగేషన్ శాఖ మంత్రి అయ్యావు మూడేళ్ళలో చేయలేనిది ముడునెలల్లో ఎమ్మెచేస్తావు అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి ప్రశ్నించారు.

బుధవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లోమాట్లాడుతూఅంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే ఫాలో అవుతారు

హరీష్ రావు కొత్త రాజ్యాంగం రాస్తున్నాడా..?అని ప్రశ్నించారు.మూడు నెలలు మంత్రి ఎట్లా అవుతారు.. ఎట్లా ఇస్తారు..?

కేసీఆర్ సీఎం...ఇరిగేషన్ మంత్రి గా డిజైన్..ప్లానింగ్ అన్నీ నువ్వు మంత్రిగా ఉన్నప్పుడే జరిగింది.. మీ హయంలోనే కూలిందిలి

సాధారణ పూరి గుడిసె కట్టే వాళ్లకు కూడా... కర్రలు ఎంత లోతు గొయ్యి తీయాలి అనే లెక్క ఉంటుందిలి




మీ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి రేవంత్... ఉత్తమ్ మీద మాట్లాడుతున్నాడు

. మూడేళ్లు మంత్రిగా ఉండే కూలిపోయే ప్రాజెక్టు కట్టినవు

ఇప్పుడు మూడు నెలలు మంత్రి అంటున్నావు.

పిల్లలలాట లెక్క ఉందా నీకు..?

మూడు నెలలు మంత్రి ఉండాలి అని నీకు అంత ఉంటేరాసిచ్చాడు అవుతుందో లేదో నాకు తెలియదు కానీ

మూడు నెలలు ఇవ్వండి అంటున్నావు కదా..?

కాంగ్రెస్ పార్టీ లోకి వస్తావా..?

పార్టీలో జాయిన్ అవుతావా..?

చేరితే... సీఎం రేవంత్... ఉత్తం ఆలోచిస్తారు

నువ్వు ఉన్నది దీ=ా లో

కాంగ్రెస్ సభ్యత్వం తీసుకో హరీష్

హరీష్ నీళ్లు నింపండి అంటున్నాడు మరి ఖమ్మం ముంగిపోవాలా

సీఎం రేవంత్ రెడ్డి కి లెటర్ పెట్టు నీళ్లు నింపండి ఖమ్మం మునిగితే నువ్వే(హరీష్) బాధ్యత తీస్కుంటా అంటూప్రజలకు మేలు జరిగే పనులు చేయండి అని సూచన చెయ్ కానీ ఇబ్బంది పెట్టె సూచనలు చెయ్యకుగురు దక్షిణ చంద్రబాబుకు ఇచ్చిండు అంటున్నరు కెసిఆర్ టీడీపీ లో నుండి వచ్చింది మరిచారా

కేటీఆర్ కి ఏం పేరు పెట్టింది మరిచారా? అని ప్రశ్నించారు.

# బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆషాడ బోనాల ఉత్సవాలు, కళ్యాణోత్సవాన్ని దేదీప్యమానంగా నిర్వహించాలి మంత్రి కొండా సురేఖ



మిగతా 2లో

బల్కంపేట అమ్మవారి దయతో రాష్ట్రం సుభిక్షంగా వుండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి మొక్కుకున్న మంత్రి కొండా సురేఖఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని అత్యంత శోభాయమానంగా, కన్నుల పండువగా నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అధికారులను ఆదేశించారు. ఏడు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఎల్లమ్మ అమ్మవారు బల్కంపేటలో కొలువై వుండటం తెలంగాణ రాష్ట్రానికి మంగళప్రదం అని మంత్రి అన్నారు. ఈ నెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణోత్సవ సమన్వయ సమావేశంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ అమ్మవారి దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో సాగిన ఈ సమావేశంలో ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వివిధ శాఖలకు అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.

# రేవంత్ రెడ్డి ని కలిసిన

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో జరిగిన ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు.




ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఈ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రి ని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సమావేశంలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి , బోర్డు సభ్యులైన ఎమ్మెల్యే శ్రీ వినోద్ వెంకటస్వామి , శ్రీమతి కొణిదెల సురేఖ , శ్రీమతి విజయ రాజం , శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ , డాక్టర్ మల్లయ్య , శ్రీమతి స్వాతి కాంతమనేని , ఎం. రాఘవేందర్ రావు , డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనపై నూతన పాలక మండలికి ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం

# మావోయిస్టులే నయం

## డ్రగ్స్ పెడ్లర్స్‌పై డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్ తెలంగాణ డ్రగ్ పెడ్లర్స్ కంటే మావోయిస్టులే నయమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. గతంలో మావోయిస్టులు గంజాయికి వ్యతిరేకంగా ఉన్నారని, ఇప్పుడు మావోయిస్టుల ప్రభావం తగ్గడంతో గంజాయి రవాణా విస్తరించిందని తెలిపారు. క్రైమ్ రివ్యూ నిర్వహించిన ఆయన, నట్టింట్లోకి, స్కూళ్ల దగ్గర చాక్లెట్ల రూపంలో డ్రగ్స్ చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడే డ్రగ్స్?ను అరికట్టకుంటే భవిష్యత్తులో ప్రమాదం తప్పదని, గంజాయి నిర్మూలనకు అందరం కలిసి యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు.

ప్రజాబలం

09 జూలై 2026 గురువారం

## ఆరేళ్లలో 67 లక్షల సైబర్ నేరాలు

ప్రపంచం మొత్తం మీద డిజిటల్ డేటాలో భారతదేశం ఇప్పుడు 20 శాతానికి చేరుకుంది. డిజిటల్ చెల్లింపులు, స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరగడంతో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు కృత్రిమ మేధస్సు (ఏఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీ ఉపయోగించి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో ప్రజలను మోసగిస్తున్నారు. కొన్ని కోట్లు కొల్లగొడుతున్నారు. 2019– 2025 వరకు 67.32 లక్షల సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రెండింట మూడొంతులు అంటే 43.22 లక్షల కేసులు గత రెండేళ్ల లోనే నమోదు కావడం గమనార్హం. గత ఆరేళ్లలో సైబర్ మోసాల ద్వారా సుమారు రూ. 55,000 కోట్లు బాధితులు నష్టపోయారు. అంటే ప్రతి ఐదు రూపాయల్లో నాలుగు రూపాయలు సైబర్ మోసాల ఖాతాకే చేరాయి. అంతేకాదు అశ్లీల పదజాలం కూడా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లద్వారా వ్యాప్తి చెందుతోంది.రేప్ వీడియో, చైల్డ్ వీడియో ద్వారా పిల్లలకు సంబంధించిన అసభ్యకరమైన పదజాలంతో పెయిడ్ యాడ్స్ కనిపించాయని వాటిని క్లిక్ చేసిన వినియోగదారులు టెలిగ్రామ్ ఛానెళ్లకు మళ్లించి ఆ వీడియోలను విక్రయిస్తున్నారని ఓ మీడియా సంస్థ బయటపెట్టగా ప్రభుత్వం స్పందించి ఆ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత మెటా సంస్థను గట్టిగా హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలు చాలా పెద్ద సమస్యలో ఓ చిన్నభాగం మాత్రమే. రోజురోజుకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అంతకన్న వేగంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. వీటి నియంత్రణకు ప్రత్యేక నియంత్రణ చట్టాన్ని పరిశీలిస్తోంది. ఇప్పటివరకు డీప్‌ఫేక్స్, ఇతర సమస్యలను నివారించడానికి ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)చట్టంపై ఆధారపడుతూ వచ్చింది అయితే ఏఐ వ్యవస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి, సాంకేతికతను సురక్షితంగా మార్చడానికి ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ పర్యావరణ వ్యవస్థ మనకు ఏర్పాటైంది. ఇందులో ఆధార్, యుపిఐ, ఒఎన్‌డిసి వ్యవస్థలు ఇమిడి ఉన్నాయి. ఆధార్ వల్ల ప్రజల గుర్తింపు స్థిరీకరణ జరగడమే కాక, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరడానికి ఉపయోగపడుతుంది. యుపిఐ అన్నది తక్షణ చెల్లింపుల వ్యవస్థ. స్మార్ట్‌ఫోన్ ద్వారా చిల్లర వ్యాపారం నుండి పెద్దపెద్ద లావాదేవీల వరకు సెకన్లలో డబ్బులు పంపడానికి, స్వీకరించడానికి తోడ్పడుతోంది. ఒఎన్‌డిసి వాణిజ్య రంగాన్ని వికేంద్రీకరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ నెట్‌వర్క్. దీని ద్వారా చిన్న వ్యాపారులు, స్థానిక విక్రేతలు, కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించవచ్చు. ఈ ప్లాట్‌ఫారాలన్నీ సామాన్యుల దైనందిన జీవితాన్ని ఎంతో సులభతరం చేశాయి. ఇవి పాలనా వ్యవహారాలను, ఆర్థిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చాయి.ఈ సౌకర్యాలు ఎలా ఉన్నా డిజిటల్ దాడులు విస్తరించే ప్రమాదాలు కూడా పెరిగాయి. కృత్రిమ మేధస్సు సహాయంతో జరిగే సైబర్ దాడులను గుర్తించడం, వాటిని నివారించడం చాలా కష్టంగా మారుతోంది. ఈ దాడులు బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్స్, రక్షణ (డిఫెన్స్), విద్యుత్, ఆరోగ్య భద్రతరంగాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు ఆధారంగానే సైబర్ నేరగాళ్లు అత్యంత నమ్మదగిన ఫిషింగ్ ఈ మెయిల్స్, డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ గుర్తింపులు, అధునాతన మాల్వేర్‌ను సృష్టిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ కనిపెట్టలేని విధంగా నిరంతరం తమ కోడ్‌ను మార్చుకునే మాల్‌వేర్‌ను సృష్టిస్తున్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఏఐ టూల్స్ సహాయంతో హ్యాకర్లు సాఫ్ట్‌వేర్‌లో లోపాలను అందరికన్నా ముందుగానే పసిగట్టి దాడులకు పాల్పడుతున్నారు. వీటిని నివారించడం సైబర్ సెక్యూరిటీ నిపుణులకు పెద్ద సవాలుగా మారింది. సైబర్ ముప్పులను నివారించడానికి ప్రభుత్వం అనేక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇండియా ఏఐ మిషన్‌తోపాటు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి ఇన్) వ్యవస్థను బలోపేతం చేసింది. జీరో ట్రస్ట్ అనే పద్ధతిని స్వీకరించింది.సాధారణ భద్రత విధానాల్లో ఒకసారి నెట్‌వర్క్ లోకి ప్రవేశించిన ఎవరినైనా లేదా ఏదైనా పరికరాన్ని నమ్ముతారు. కానీ జీరో ట్రస్ట్ విధానంలో, నెట్‌వర్క్ లోపల ఉన్నా లేదా బయట ఉన్నా ఎవరినీ గుడ్డిగా నమ్మరు. ఆ వినియోగదారుడి పనికి అవసరమైన డేటా, ఫైల్స్ లేదా అప్లికేషన్‌కు మాత్రమే అనుసంధానం కలుగుతుంది. దీనివల్ల డేటా రక్షణ కలుగుతుంది. సైబర్ దాడుల నుండి డేటాను కాపాడుకోడానికి ప్రభుత్వ ఏజెన్సీలు సిఇఆర్‌టి ఇన్ వంటి సంస్థలు భద్రతా లోపాలను గంటల వ్యవధి లోనే పరిష్కరించాలన్న నిబంధనలు తీసుకు వస్తున్నారు. భారత్ ఏ దేశంపై ఆధారపడకుండా ఇప్పుడు స్వంతంగా కృత్రిమ మేధస్సు సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. రూ.10,300 కోట్లకు పైగా బడ్జెట్‌తో కేంద్ర ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించింది. లక్షలాది మందికి ఉపయోగపడేలా జిపియు కంప్యూటింగ్ (గ్రాఫింగ్ ప్రాసెసింగ్ యూనిట్), స్టార్టప్ ఫండింగ్ వ్యవస్థలను అందుబాటు లోకి తెస్తోంది. ఏదేమైనా ఈ ప్రయత్నాలన్నీ విచ్ఛిన్నంగానే ఉంటున్నాయి. 2024లో దేశవ్యాప్తంగా మొత్తం 1,01,118 సైబర్ నేరాలు నమోదయ్యాయి. కాగా తెలంగాణలో వాటి సంఖ్య 27,230. అంటే తెలంగాణ వాటానే 27%గా నమోదయింది. రాష్ట్రంలో రోజుకు సగటున 75 సైబర్ నేరాల కేసులు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే తరహాలో కర్ణాటకలో 21,993 కేసులు నమోదై రెండోస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో ఆర్థిక మోసాల బారిన పడుతున్న బాధితుల్లో తెలంగాణ వాసులు దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.క్రైమ్‌రేట్ ఏకంగా 71.1 : ఒకవైపు సైబర్ నేరగాళ్ల ముఠాలు తెలంగాణ వాసుల్నే లక్ష్యంగా చేసుకొని ఆర్థిక దోపిడీకి పాల్పడుతుంటే మరోవైపు అభియోగాల నమోదు రేటు అధమ స్థానంలో ఉండటం విస్తుగొలుపుతోంది. జనాభా ఆధారంగా రాష్ట్రంలో క్రైమ్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా 71.1గా నమోదు అయింది. రెండోస్థానంలో ఉన్న కర్ణాటకలో అది 32.2. దేశవ్యాప్త సగటు 7.4 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత విషయంలో పోలీస్‌శాఖ వాదన మరోలా వినిపిస్తోంది. తమకు అందుతున్న ప్రతీ ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తుండటంతోనే కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా కేసుల నమోదులో ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీసులు అభియోగపత్రాల నమోదు రేటులో మాత్రం ఘోరంగా విఫలమవుతున్నట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. రాష్ట్రంలో ఈ సగటు కేవలం 16.2 కాగా దేశవ్యాప్త సగటు ఏకంగా 31.6గా నమోదయింది.వీటికి సంబంధించిన ఏజెన్సీలు వేటికి అవే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి తప్ప సమన్వయం కనిపించడం లేదు. ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (14 సి)ను బలోపేతం చేయడం ద్వారా కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సమన్వయం పెరిగి సైబర్ బెదిరింపుల ముప్పును ఎదుర్కోగలుగుతారు. భారత దేశం తన ఏఐ వ్యూహంలో కేవలం సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాక, దానిని సైబర్ దాడుల నుండి రక్షించుకునే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవడం తప్పనిసరి

# బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆషాఢ బోనాల ఉత్సవాలు, కళ్యాణోత్సవాన్ని దేదీప్యమానంగా నిర్వహించాలి మంత్రి కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరక్టర్ హనుమంతరావు, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల, అడిషనల్ సిపి ఇక్బాల్, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ఆర్ అండ్ బి సిఈ నర్సింహారావు, దేవాదాయ, టిజిఎస్పిడిసిఎల్, జిహెచ్ఎంసి, పోలీస్, ట్రాఫిక్, అగ్నిమాపక, వైద్యారోగ్య శాఖ తదితర శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. బల్కంపేట దేవస్థానంలో ఈ నెల 20వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఎదుర్కోలు ఉత్సవంతో వార్షిక కళ్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని, 21వ తేదీన ఉదయం 9 గంటలకు అత్యంత వైభవంగా అమ్మవారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారని, 22వ తేదీన సాయంత్రం 6 గంటలకు రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. బోనాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భక్తులు వచ్చిపోయే మార్గలతో పాటు, క్యూలైన్లలో తోపులాట జరగకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని మంత్రి నిర్దేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విఐపి, వివిఐపిలకు కేటాయించిన ఎంట్రెన్స్ ల దగ్గర భద్రత పెంచడంతో పాటు వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా భక్తుల సందేహాలను తీర్చాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులు ప్రశాంతంగా, సురక్షితంగా అమ్మవారిని దర్శించుకునేలా అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణ, కళ్యాణ మండపం, రథోత్సవ ఏర్పాట్లు, ప్రసాదాల పంపిణీ, వాలంటీర్ల నియామకం, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ఉత్సవాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.పోలీసు, ట్రాఫిక్ శాఖలు పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, రద్దీ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, శివసత్తులు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు దిశగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు, చెత్త తొలగింపు, దోమల నివారణ, స్ట్రీట్ లైట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, మొబైల్ టాయిలెట్లు, శానిటేషన్ ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.జలమండలి నిరంతర తాగునీటి సరఫరాతో పాటు వాటర్ ట్యాంకర్లు, తాగునీటి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డికి మంత్రి సురేఖ సూచించారు. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు బ్యాకప్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులకు ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో కరెంటు ప్రమదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని టిజిఎస్పిడిసిఎల్ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

వైద్య ఆరోగ్య శాఖ తాత్కాలిక వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్‌లు, అత్యవసర వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. బోనాల ఉత్సవాలు, కళ్యాణోత్సవం జరిగే మూడు రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి సూచించారు. అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆర్టీసీ భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సులు నడపాలని, సాంస్కృతిక శాఖ బోనాల వైభవాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, సమాచార పౌరసంబంధాల శాఖ ఉత్సవాల తేదీలు, కార్యక్రమాలు, ట్రాఫిక్ మళ్లింపులు, భక్తులకు సూచనలు తదితర సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ శాఖల వారీగా చేపడుతున్న ఏర్పాట్లను మంత్రికి వివరించగా, నిర్దేశించిన గడువులో అన్ని పనులు పూర్తి చేసి భక్తి, భద్రత, పరిశుభ్రత, సౌకర్యాల కల్పన అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యమిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు.ఆర్టీసీ భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సులు నడపాలని, సమాచార పౌరసంబంధాల శాఖ ఉత్సవాలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. సాంస్కృతిక శాఖ తరఫున చేపడుతున్న కార్యక్రమాల పై మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు. ఎదుర్కోలు, కళ్యాణోత్సవం, రథోత్సవం సందర్భంగా ఆ శాఖ తరఫున చేపడుతున్నట్లు ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. బోనాల ఉత్సవాల నిర్వహణలో పోలీసు శాఖ పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగినదని మంత్రి అన్నారు. లక్షలాదిగా భక్తులు బల్కంపేట అమ్మవారి దర్శించుకునే పరిస్థితుల నేపథ్యంలో అనుమానితుల ఫోటోలు ప్రత్యేకంగా వాల్ పోస్టర్లుగా ప్రదర్శించాలని, తప్పిపోయిన పిల్లల జాడ తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆషాడ బోనాల జాతర, ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం పోస్టర్ లను మంత్రి సురేఖ ఆవిష్కరించారు.

# గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారుగుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప విషయమని తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు.బి×పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశార.ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘా రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా వనపర్తి నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ భవనాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ భవనం సైతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు.రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి అప్లికేషన్ వెరిఫై చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.సాదా బైనామ ఉండి పొజిషన్ లో ఉన్న రైతులకు రెగ్యులరైజ్ చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే ఉన్న పథకాలను ఏమాత్రం తీసివేయకుండా వాటికి అదనంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా తమ ఇండ్లను నిర్మించుకోవాలని మంత్రి సూచించారు.అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలు లబ్ధిదారులు తమకు నిర్దేశించిన పరిమితుల్లోనే ఇల్లు కట్టుకోవాలని, అప్పులు చేసి ఇండ్లు కట్టవద్దని సూచించారు.వనపర్తి నియోజకవర్గంతో పాటుగానే కొల్లాపూర్ నియోజక వర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పొంగులేటిని కోరారు.ప్రభుత్వంపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు.

## తెలంగాణలో చెరువుల పునరుద్ధరణ -- గ్రామీణాభివృద్ధికి నూతన దిశ

(సి.హెచ్.ప్రతాప్)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో చెరువులకు ప్రత్యేక స్థానం ఉంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల జీవనాధారంగా నిలిచిన చెరువులు కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయాయి. అయితే ఇటీవల చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల వ్యవసాయం, పర్యావరణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు కొత్త ఊపు లభిస్తోంది.

చెరువులు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. చెరువుల్లో పూడిక తొలగించడం, గట్లు బలోపేతం చేయడం, కాలువలను శుభ్రపరచడం వంటి చర్యల వల్ల సాగునీటి లభ్యత పెరుగుతోంది. ఫలితంగా రైతులు అధిక దిగుబడులు సాధించే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. భూగర్భ జలమట్టం పెరగడం వల్ల బోర్లు, బావుల్లో నీటి లభ్యత కూడా మెరుగవుతోంది.

చెరువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యతకు కూడా మేలు జరుగుతోంది. పక్షులు, జలచరాలు, ఇతర జీవరాశులకు సహజ ఆవాసాలు లభిస్తున్నాయి. చెరువుల పరిసరాల్లో పచ్చదనం పెరగడంతో ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గి స్థానిక వాతావరణం అనుకూలంగా మారుతోంది. చేపల పెంపకం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. గ్రామీణ పర్యాటకానికి కూడా చెరువులు ఆకర్షణీయ కేంద్రాలుగా మారే అవకాశం ఉంది.

అయితే చెరువులను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ప్రజలు కూడా ఆక్రమణలను నిరోధించడం, చెత్తను వేయకుండా చూడడం, నీటి వనరులను కాలుష్యం కాకుండా సంరక్షించడం వంటి బాధ్యతలను స్వీకరించాలి. స్థానిక సంస్థలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు కలిసి చెరువుల పరిరక్షణలో చురుకుగా పాల్గొంటే దీర్ఘకాలిక ఫలితాలు సాధ్యమవుతాయి.

నీటి వనరుల సంరక్షణే భవిష్యత్ తరాలకు భద్రమైన జీవనానికి పునాది. చెరువులను పరిరక్షించడం ద్వారా తెలంగాణ వ్యవసాయం మరింత బలపడటమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం చేకూరుతుంది. ప్రకృతి సంపదను సంరక్షిస్తూ అభివృద్ధి సాధించే మార్గంలో చెరువుల పునరుద్ధరణ ఒక ఆదర్శప్రాయమైన కార్యక్రమంగా నిలవాలి.

# తుంగతుర్తి కాంగ్రెస్‌లో అసంతృప్తి..

### ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వ్యతిరేకంగా గాంధీ భవన్ ముందు కాంగ్రెస్ నేతల ఆందోళన




హైద్రాబాద్ జూలై 8: తుంగతుర్తినియోజకవర్గంలో కొత్తగా ప్రకటించిన మండల స్థాయి కాంగ్రెస్ కమిటీలను వ్యతిరేకిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.

ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనబెట్టి, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ పదవులు ఇవ్వడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, మండల కమిటీలను రద్దు చేసి నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలతో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆందోళన సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీని కాపాడాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

## పవన్ కళ్యాణ్ వీరాభిమాని పానుగోటీ నిరంజన్ ఆకస్మిత మరణం

### అంతిమయాత్రలో పాల్గొన్న రాజనాల శ్రీహరి



హన్మకొండ జులై 8 ; హనుమకొండ జిల్లాలో కేయూ యూనివర్సిటీ దగ్గర హనుమాన్ నగర్ చెందిన పవన్ కళ్యాణ్ వీరాభిమాని పొనుగోటీ నిరంజన్ మరణించిన వార్త తెలవడంతో హుటాహుటిన వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అనంతరం నిరంజన్ అంతిమయాత్రలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నిరంజన్ చివరి కోరిక పవన్ కళ్యాణ్ ని కలవాలని ఒక మెసేజ్ ద్వారా స్పందించి వెంటనే నిరంజన్ కుటుంబ సభ్యులను మనోధైర్యాన్ని కల్పించి ఆర్థికపరంగా ఆదుకొని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చినారు కొద్ది రోజులకే నిరంజన్ మరణించడం ఇరు రాష్ట్రాల తెలుగు ప్రజలకు దుర్భాంతి గురైనారు ఈ వార్త పవన్ కళ్యాణ్ తెలిసిన వెంటనే దిగ్భ్రాంతి గురి అయినాడు నిరంజన్ కుటుంబ సభ్యులకు ఫోన్లో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని నింపినాడు అన్నివేళలా తెలంగాణ ప్రజలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి రుణపడి ఉంటారు కార్యక్రమంలో చిలివేరి శంకర్. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్. బాలు గౌడ్. మెరుగు అశోక్ తులసి శశి గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు..

## మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమం




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్/జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సహకారంతో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఝరాసంగం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది,ఈ సందర్భంగా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి కె. లలిత కుమారి గారు మాట్లాడుతూ, బాల్య వివాహాల నిషేధ చట్టం--2006, పోష్ చట్టం, పోక్సో చట్టం, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్లు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆడపిల్లల ప్రాముఖ్యత, విద్య యొక్క అవసరం, మహిళల భద్రత మరియు సాధికారతకు సంబంధించిన పలు అంశాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో సీడీపీఓ,డీసీపీవో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త, మెడికల్ ఆఫీసర్, సఖి సెంటర్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పోలీసు శాఖ సిబ్బంది, జెండర్ స్పెషలిస్ట్, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# రూ.4 కోట్ల నిధులతో సిసి రోడ్ పనుల ప్రారంభం...

### రూ. 1.40 కోట్లతో 11 వ వార్డు శిల్పా వెంచర్ లో సిసి రోడ్
### రూ.1.60 కోట్లతో 33 వ వార్డులో సిసి ? రోడ్
### రూ. 1 కోట్లతో 28 వ వార్డు లో సిసి రోడ్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ.4 కోట్లతో చేపట్టిన సిసి రోడ్ పనులను ప్రారంభించారు,11 వ వార్డు లోని శిల్పా వెంచర్ సిసి రోడ్ పనులను ప్రారంభించారు,అనంతరం 33 వ వార్డు, 28 వార్డుల్లో సిసి రోడ్ పనులను సైతం ఆమె ప్రారంభించారు,ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి సహకారంతో సంగారెడ్డి మున్సిపాలిటీలో పనులు ప్రారంభమవుతున్నాయని,రానున్న కాలంలో మరిన్ని నిధులతో సంగారెడ్డిలో ప్రతీ వార్డ్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నరు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ రఘు రాథోడ్,బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, నాయకులు కూన సంతోష్,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,నాయకులు మహేష్,రవి నాయక్,తులసి రామ్, దశరథ్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీశైలం, సతీశ్ రెడ్డి, నవాజ్, అశ్విన్, కో ఆప్షన్ సభ్యులు బబ్బు, తదితరులు పాల్గొన్నారు.




# పవన్ హోమ్ మంత్రి..?



విజయవాడ, జూలై 8, ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో అనుచిత ప్రవర్తనను అదుపు చేయాలనే ఉద్దేశంతో ఉన్న ప్రభుత్వం ఉగ్రవాదులపై ప్రయోగించే ఉపా చట్టాన్ని వాడుకోవడం సంచలనంగా మారింది. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు గతంలో ఎప్పుడూ ఇంత కఠిన నిర్ణయాలు తీసుకోలేదని, ఇప్పుడు సాధారణ కేసులలో కూడా విపరీతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని చర్చ జరుగుతోంది. చంద్రబాబు ఇలా మారడానికి కారణాలు ఏమైవుంటాయని ఆరా తీస్తున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉప ముఖ్యమంత్రి పవన్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని, అందుకే సీఎం కూడా తన ప్రసంగాల్లో పవన్ పై జరుగుతున్న దాడిని ప్రస్తావిస్తూ తన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలకు వివరిస్తున్నారని అంటున్నారు. దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ నేత అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశ్చర్యకరంగా పవన్ ప్రభావంతో నిర్ణయాలు తీసుకోవడం ఏంటి? అన్నదే ప్రస్తుతం పొలిటికల్ సర్కిల్స్ లో విస్తృత చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే ముందు వంద సార్లు ఆలోచించే చంద్రబాబు, తన 4.0 సర్కారులో మాత్రం కొన్ని అంశాల్లో జోరు చూపిస్తుండటమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. ఇందులో ప్రధానంగా సోషల్ మీడియా కేసుల విషయంలో చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రత్యర్థులను కూడా విస్మయానికి గురిచేస్తున్నాయని చెబుతున్నారు.రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న చంద్రబాబుకు తొలి రెండు విడతలు సాఫీగా సాగిపోయాయి. అప్పట్లో సోషల్ మీడియా ప్రభావం లేకపోవడంతో చంద్రబాబు రాజకీయాలు ఒక మోస్తరుగా సాగిపోయేవి అని చెబుతున్నారు. అయితే 2014లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యాక సోషల్ మీడియా నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న చంద్రబాబు అధికారంలో ఉన్నంత వరకు అవేవీ తనను ఇబ్బంది పెట్టే సమస్యగా భావించలేదని అంటున్నారు. దీంతో అప్పట్లో అంటే 2014-19 మధ్య చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలో పనిచేసిన వారిపై సోషల్ మీడియాలో ఎంతలా దాడి చేసినా పెద్దగా పట్టించుకోలేదని, పోలీసు కేసులు కూడా పెద్దగా పెట్టలేదని అంటున్నారు. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఈ పరిస్థితిలో పూర్తి మార్పు కనిపిస్తోందని చెబుతున్నారు 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్నాళ్లు సోషల్ మీడియా పోస్టులపై ఉదాసీనంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ స్ట్రాంగ్ రియాక్షన్ తో కేసుల నమోదుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. తనతోపాటు కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై పోలీసులు కనీస చర్యలు తీసుకోలేదని పవన్ అసంతృప్తి వ్యక్తం చేసిన తర్వాత వరుసపెట్టి కేసులు నమోదు చేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురిని అరెస్టు చేయడం గమనిస్తే ప్రభుత్వంపై పవన్ ఒత్తిడి ఎక్కువగానే ఉందన్న విషయం అర్థమవుతోందని అంటున్నారు. ప్రస్తుతం యూట్యూబర్ రావణ్ అరెస్టు ముందు కూడా 'తాను హోంమంత్రి అయితే' అంటూ పవన్ సోషల్ మీడియా కార్యకర్తలను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆ తర్వాత రావణ్ అరెస్టు జరగడం, వరుసగా బెయిలు వస్తున్న దశలో ఉపా చట్టం ప్రయోగించడం చూస్తే ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి ఉందనే విషయం అర్థమవుతోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు తన మిత్రుడిని కాపాడుకోవడం కోసం సీఎం చంద్రబాబు ఇంతటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవడమే అంతుచిక్కడం లేదని అంటున్నారు. నాన్చుడు ధోరణితో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తారని, ప్రతివిషయాన్ని భూతద్దంలో చూస్తారని టీడీపీ కార్యకర్తలు సైతం విమర్శిస్తుంటారని చెబుతారు. కానీ, పవన్ విషయంలో చంద్రబాబు నాన్చుడు ధోరణికి స్వస్తి చెప్పడమే కాకుండా, ఆఘమేఘాలపై నిర్ణయాలు తీసుకోవడం, యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం చూస్తే ఉప ముఖ్యమంత్రికి ప్రభుత్వంలో ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నారో అర్థమవుతోందని అంటున్నారు. అయితే ఇలాంటి కఠిన నిర్ణయాలు ప్రభుత్వానికి మంచి చేస్తాయా? లేదా? అన్న విషయమై సీఎం ఆలోచన చేస్తున్నారో? లేదో? కూడా తెలియడం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# రామప్ప దేవాలయానికి ఉప ఆలయానికి మరొక గుర్తింపు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూలై 08** పాలంపేట కాకతీయులచే నిర్మించబడిన పాలంపేట గ్రామంలో వెలసిన శివ తార కేశవ ఆలయం కు జాతీయ హోదా లభించింది ఇంతకుముందే రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొందగా మరోసారి రామప్ప ఉప దేవాలయము గా పేరుగాంచిన శివ తారకేశవ ఆలయానికి జాతీయ హోదా రావడంతో ములుగు జిల్లాకు భక్తుల తాకిడి మరింత పెరుగుతుందని అధికారుల ప్రణాళికలు




జాతీయ హోదా కల్పించడంతో సంబంధిత దేవాలయంలో చెక్కబడిన శిల్పాల పై ప్రత్యేక నిపుణులచే పరిశోధనలు ఏర్పాటు చేసి శిథిల వ్యవస్థలో ఉన్న శిల్పాలను పునరుద్ధరణ చేసి భక్తులకు పర్యాటకులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సలహాదారులు తెలియజేశారు దీనితో ములుగు జిల్లాకు మరో అరుదైన గౌరవం లభించిందని ములుగు జిల్లా వాసులు కృతజ్ఞత తెలియజేస్తున్నారు

### అక్రమ ఇసుక ఫిల్టర్ల పై కఠిన చర్యలు తీసుకోండి...

# అక్రమ కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వొద్దు:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** :సంగారెడ్డి/జిల్లాలో చేపడుతున్న ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలు ప్రభుత్వ నిబంధనలు,పర్యావరణ ప్రమాణాలు, భూగర్భ జలాల సంరక్షణకు సంబంధించిన చట్టాలకు అనుగుణంగా మాత్రమే నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిల్టర్ ఇసుక కార్యకలాపాలు సంబంధిత అనుమతులు,నిబంధనలను కచ్చితంగా పాటించేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అనుమతులు లేని ఫిల్టర్ ఇసుక యూనిట్లు, అక్రమ ఇసుక నిల్వలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలను గుర్తించి వెంటనే అడ్డుకోవాలని, వాహనాలను సీజ్ చేయాలని, అవసరమైతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సంగారెడ్డి,జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల రమ్య



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 8** తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా జమ్మికుంట మండల కేంద్రానికి చెందిన వేముల రమ్యను రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియమించారు. హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం లో రమ్య కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం కోసం వేముల రమ్య సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసంతో ఆమెకు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వేముల రమ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, రాష్ట్ర కోశాధికారి జెల్ల రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, మహిళా చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. సంస్థ బలోపేతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహిళా విభాగాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

### విజయవాడ టూ టౌన్ ,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఐఏ సోదాలు

విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వించిపేటలో తెల్లవారుజాము నుంచి ఎన్ఐఏ (ఔఎం) అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వించిపేట గాంధీ బొమ్మ సెంటర్లోని ఓ నివాస గృహంలో ఎన్ఐఏ బృందం తనిఖీలు చేపట్టింది. స్థానిక పోలీసుల సహకారంతో సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ఎన్ఐఏ అధికారులు పలు

# గ్రామీణాభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం...

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు,మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ఏపీవోలు, ఎంపీఓలు, డీపీఎంలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుండి వీసీ ద్వారా వివో భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, పాఠశాల మరుగుదొడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎస్టిమేషన్ జనరేట్ చేయాలన్నారు.
అలాగే వివో భవనాలు,గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు,కమ్యూనిటీ సోక్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులను కూడా వేగవంతం చేసి గ్రామాల్లో పారిశుద్ధ్యం, భూగర్భ జలాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రతి వారం కనీసం రెండుసార్లు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, రూఫ్ లీకేజీలు, మరుగుదొడ్లు,స్టోరేజ్ రూములు, విద్యుత్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులను పరిశీలించి లోపాలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,మండల స్థాయి అధికారులందరితో ఎంపీడీవోలు క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ అన్ని అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు,జిల్లాలోని ఏడు మండలాల్లో ప్రతిపాదిత 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని, అలాగే బీఎస్ఎన్ఎల్ టవర్లు,వివో భవనాల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఆయా తహసీల్దార్లకు సూచించారు,సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు,డీఆర్డీఓ జ్యోతి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీపీఓ మల్లారెడ్డి, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలరాజ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు,పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు బిఆర్ఎస్ కండువా కప్పి కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు

## అని కండువా కప్పి అబద్ధాలు చెప్పడం సిగ్గు సేటు

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 08** మంగళవారం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు లక్ష్మీపూర్ జీపీకి వచ్చి వారి బిఆర్ఎస్ కార్యకర్తలే



వారికే బిఆర్ఎస్ గులాబీ కండువా కప్పి కాంగ్రెస్ నుండి భారీ చేరికలు అని చెప్పుకోవడం సిగ్గు సేటు అని బిఆర్ఎస్ నాయకులను ఖండించిన.
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాంబాబు
నిన్న చేరినటువంటి నాయకులకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు ఒకవేల వారు నిజంగానే కాంగ్రెస్ నాయకులు అయితే వారిలో కనీసం ఒక పదవి అయినా కాంగ్రెస్ పార్టీ నుండి ఉన్నవారు అయితే నిరూపించండి వారి బిఆర్ఎస్ పార్టీ నాయకులకే వారి గులాబీ కండువే కప్పుకొని కాంగ్రెస్ వాళ్ళు అనడం సరైనది కాదు ఇక్కడ మా కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది గత పది సంవత్సరాల మీ దుర్మార్గ బిఆర్ఎస్ పాలనలో కూడా కన్నాయిగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీకి కుట్టుబడి జడ్పీటీసీ ఎంపీపీ స్థానాల్ని సొంతం చేసుకున్నాం ఇక్కడ బిఆర్ఎస్ సున్నా పరిస్థితిలో ఉన్నందున కావాలని ఇక్కడి మీ బిఆర్ఎస్ మండల నాయకులు మిమ్మల్ని పిలిపించి మీ కార్యకర్తలకు మీరే కండువా కప్పుకొని కాంగ్రెస్ వాళ్లు అని చెప్పుకోవడం మీకే సిగ్గు ..
ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో మంత్రిసీతక్క నేత్రుత్వంలో ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ నేరుగా ప్రతి ఇంటికి వేళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకొని నెరవేరుస్తుంటే అది చూడలేక బిఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నాయి
మీ హయాంలో లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీకి కనీసం ఒక్క రోడ్డు కానీ డ్రైనేజీ కానీ వేసారా ప్రజా సమస్యలు తెలుసుకున్నారా కానీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ప్రతి వాడవాడకు సీసీ రోడ్లు,డ్రైనేజి,నూతనంగా గ్రామ పంచాయతీ నిర్మాణం, నేరుగా మంత్రి సీతక్క వచ్చి ప్రజా దర్బలు పెట్టి అన్ని శాఖల అధికారులతో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ నెరవేరుస్తున్నారు దానితో పాటు ప్రభుత్వ పథకాలు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న రకం వారి బోనస్, మహిళ శక్తి మహిళల కోసం ప్రత్యేకంగా భవనాలు ఏర్పాటు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పింఛండ్లు,సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి ఇలాంటి అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారాలు చేసి బురద చల్లలని చూస్తే ఊరుకొం ఇకనుండి అయినా మీ బిఆర్ఎస్ నాయకుల వంకర బుద్ధి మార్చుకోండి నిన్న చేరినటువంటి నాయకులకు మా కాంగ్రెస్ పార్జీ నాయకులకు ఎటువంటి సంబంధం లేదు అని బిఆర్ఎస్ నాయకులను ఖండించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాంబాబు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ, అప్సర్ పాషా.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## పొద్దుటూరులో ఏకకాలంలో ఆరు చోట్ల అకస్మిక దాడులు

కడప ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రొద్దుటూరులోని నిషేధిత విష రసాయనాల ఫ్యాక్టరీలపై ఏకకాలంలో 6 చోట్ల అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు.సీఐలు కొండారెడ్డి, వంశీనాథ్, రామాంజనేయుడు, నాగభూషణ్, ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, ప్రణయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని బృందాలు ఏకకాలంలో 6 చోట్ల సోదాలు చేశారు.పోలీస్, ఎస్బీ, విజిలెన్స్, రెవిన్యూ, ఇండస్ట్రీస్, ఫుడ్, ఫైర్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు....ఈ ఘటనతో వించిపేట ప్రాంతంలో స్థానికంగా ఆసక్తి నెలకొంది

# హైదరాబాద్ లో కార్మిక మంత్రి ప్రజా దర్బారు

విజయవాడ, జూలై 8, సాధారణంగా ఒక రాష్ట్రానికి చెందిన మంత్రులు తమ సొంత నియోజకవర్గాలు లేదా జిల్లా కేంద్రాల్లో ప్రజా దర్బార్‌లు నిర్వహించి సమస్యలను పరిష్కరించడం మనం చూస్తుంటాం. కానీ, ఏపీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సరికొత్త సంప్రదాయానికి తెరలేపారు. పక్క రాష్ట్రమైన హైదరాబాద్‌లో ఏకంగా ప్రజా దర్బారుతోపాటు జాబ్ మేళా నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. హైదరాబాద్‌లో భిక్షపతి యాదవ్ కళ్యాణ మండపంలో మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా తెలుగు రాష్ట్రాల రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా మంత్రి సుభాష్ వినూత్నంగా ఈ కార్యక్రమం నిర్వహించారని అంటున్నారు. సాధారణంగా వృత్తి, వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన లక్షల మంది ఏపీ వాసులు తమ సొంత రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సేవలు, పరిష్కారాల కోసం చాలా ఇబ్బందులు పడుతుంటారు. చిన్నచిన్న పనుల కోసం హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు వెళ్లి ఆ పనులు చేయించుకునేందుకు వ్యయప్రసాలకు గురవుతుంటారు. ఇలాంటి వారి కోసం మంత్రి సుభాష్ చేసిన ప్రయోగం అభినందనలు అందుకుంటోంది. సహజంగా ఎన్నికల సమయంలో ఓటర్లు ఎక్కడ ఉంటే నేతలు అక్కడకు క్యూ కడుతుంటారు. అదేవిధంగా ప్రజలకు పాలన చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటిస్తుంటారు. కానీ, తమ ప్రాంత ప్రజల కోసం పక్క రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమే అంటున్నారు. పక్క రాష్ట్రంలో ఒక మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించడం రాజకీయంగా ఒక వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. తమ ప్రాంతీయులు ఎక్కడ ఉన్నా వారికి అండగా ఉంటామనే సంకేతాన్ని పంపడం ద్వారా మంత్రి తన సొంత నియోజకవర్గంలో క్రేజ్ పెంచుకునే ఎత్తుగడ అమలు చేశారని అంటున్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే మంత్రి సుభాష్ ప్రజాదర్బార్, జాబ్ మేళా అంటూ హడావుడి చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఏది ఏమైనా, హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వేడిని పెంచడమే కాకుండా, ప్రజా రవాణా, సంక్షేమ పథకాలపై కూడా చర్చను రేకెత్తించింది, తన ప్రజాదర్బార్ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనను చూసి మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోనే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నగరాల్లో నిర్వహించే అవకాశం ఉందని ఆయన సంకేతాలిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ తరహా వినూత్న ప్రయత్నాలు ప్రజాసేవలో సరికొత్త ఒరవడికి నాంది పలికే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఉగ్రామ్ అద్భుతం...
# తెలంగాణ స్టార్టప్ రెడీ

హైదరాబాద్, జూలై 8 తెలంగాణకు చెందిన రక్షణ స్టార్టప్ 'ద్వీప డిఫెన్స్' డీఆర్డీవోతో కలిసి అద్భుతం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వదేశీ ఆయుధాల తయారీపై డీఆర్డీవో దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్రం కూడా రక్షణ బడ్జెట్ పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన స్టార్టప్ 7.6౫51 ఎంఎం క్యాలిబర్‌లో ఉగ్రం(జఉఖీంఓ) అనే దేశీ రైఫిల్‌ను అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టును కేవలం 100 రోజుల్లోనే డిజైన్ చేసి, నమూనా తయారు చేయడం రక్షణ రంగంలో వేగాన్ని పెంచింది. సాధారణంగా ఆయుధాల అభివృద్ధికి సంవత్సరాలు పట్టే పరిస్థితుల్లో ఈ వేగం ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి బలం చేకూర్చుతోంది. ఉగ్రమ్ రైఫిల్ భారత సైన్యం, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్వహించిన కఠినమైన పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఈ రైఫిల్‌ను తమ ఆయుధభండారంలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. సాధారణంగా విదేశీ ఆయుధాలపై ఆధారపడే సీఏపీఎఫ్‌కు దేశీ రైఫిల్ అందుబాటులోకి రావడంతో ఖర్చు తగ్గడం, సరఫరా భద్రత పెరగడం, నిర్వహణ సౌలభ్యం వంటి ప్రయోజనాలు ఏర్పడతాయి. డీఆర్డీవోకి చెందిన ఆయుధ పరిశోధన, అభివృద్ధి సంస్థతో స్టార్టప్ సంయుక్తంగా పని చేయడంతో ఈ వేగం సాధ్యమైంది. ప్రైవేట్‌రంగ స్టార్టప్‌లు తమ సౌలభ్యం, ఆవిష్కరణ సామర్థ్యం, త్వరిత నిర్ణయాలతో డీఆర్డీవో సాంకేతిక నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాయి. ఇది రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటుతోంది. 100 రోజుల్లో డిజైన్ నుంచి నమూనా వరకు పూర్తి చేయడం భవిష్యత్తులో అత్యవసర అవసరాలకు త్వరితంగా స్పందించే సామర్థ్యాన్ని నిరూపిస్తోంది.

ఈ విజయం రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సీఏపీఎఫ్‌కు వంటి పెద్ద సంఖ్యలో ఆయుధాలు అవసరమయ్యే బలగాలకు స్థానికంగా ఉత్పత్తి అయ్యే రైఫిల్‌లు అందుబాటులోకి రావడం వల్ల దేశీయ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో రక్షణ స్టార్టప్‌లు వృద్ధి చెందడం దేశవ్యాప్తంగా రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థను బలపరుస్తోంది. ఉగ్రం విజయం తర్వాత ఇలాంటి స్టార్టప్‌లు మరిన్ని ఆయుధాలు, సామగ్రి అభివృద్ధిలో ముందుకు రావడానికి మార్గం సుగమం అవుతోంది. డీఆర్డీవోతో సహకారం కొనసాగితే, భారత్ రక్షణ రంగంలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు సాధించే అవకాశాలు పెరుగుతాయి. ఈ మోడల్ ఇతర రంగాల్లో కూడా ప్రైవేట్ రంగం, ప్రభుత్వ సంస్థల మధ్య సహకారానికి ఆదర్శంగా నిలుస్తుంది.

## సముద్రంలో మత్స్యకారుల గల్లంతు
## ముగిసిన గాలింపు చర్యలు

విశాఖపట్నం మత్స్యకారుల గల్లంతు ఘటనలో నేవీ, కోస్ట్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్ ముగిసింది. మంగళవారం అర్ధరాత్రి 12 వరకు గాలింపు చర్యలు కొనసాగాయి. ఆరుగురి ఆచూకీ లభ్యం కాలేదు. జులై 1న సముద్రంలోకి వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. జూలై 4న బోటుకు ప్రమాదంతో సముద్రంలో గల్లంతు అయ్యారు. ఒకరిని మాత్రం రక్షించారు. గల్లంతయిన వారి కుటుంబాలు తమ వారి కోసం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మంత్రి అచ్చెన్నాయుడు ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల తక్షణ సాయం చేయాలని కలెక్టర్ కు ఆదేశం ఇచ్చారు.

## ఎంజీ యూనివర్సిటీలో విద్యార్థినుల ఆందోళన

నల్గొండ పట్టణంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థినిలు అర్ధరాత్రి ఆందోళనకు దిగారు. హాస్టల్ బాత్ రూముల్లో నీటి కొరత ఉందంటూ వీసీ నివాసం ముట్టడించారు. రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. వీసీ బయటకు వచ్చే వరకు కదిలేది లేదన్నారు. రెండు గంటలుగా వీసీ నివాసం ఎదుటే విద్యార్థినుల బైఠాయించారు. విద్యార్థినుల నిరసనకు ఏబీవీపీ కార్యకర్తలు మద్దతు తెలిపారు. క్యాంపస్ లోకి అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులను పిలిపించడం ఏంటని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో? విద్యార్థినిలు యూనివర్సిటీ అధికారులు, పోలీసులతో తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగారు.

## పవన్ కళ్యాణ్ అభిమాని చిన్నారి నిరంజన్ కన్నుమూత

హైదరాబాద్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమాని చిన్నారి నిరంజన్ మృతి చెందాడు. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ చివరి కోరికను పవన్ కళ్యాణ్ నెరవేర్చిన సంగతి తెలిసిందే. గత నెల 17న హన్మకొండకు వెళ్లి బాలుడిని పవన్ కళ్యాణ్ పరామర్శించారు. మంగళవారం అర్ధరాత్రి పరిస్థితి విషమించి బాలుడు నిరంజన్ మృతి చెందాడు.

## ఎల్లారెడ్డిపల్లిలో చిరుత కలకలం

నిజామాబాద్ఎల్లారెడ్డి పల్లిలో చిరుత సంచారం కలకలం రేపింది. మంగళవారం అర్ధరాత్రి చిరుత శ్రావణ్ అనే రైతు పౌల్ట్రీ ఫామ్ లోకి దూరింది. చిరుత తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో చిక్కాయి. కుక్కలు అరవడంతో చిరుత వెనుదిరిగి వెళ్లిపోయింది.

# వివాదంలో పులవర్తి...

తిరుపతి, జూలై 8 : తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలు కట్టుబాటు తప్పుతున్నారు. ఆడియో లీకులు, వీడియోలు విడుదలవుతాయని తెలిసి కూడా కొందరు ఎమ్మెల్యేలు ఆవేశంతో చేస్తున్న పనులు పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారు. ఇటీవల చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఒక కాంగ్రెస్ నేతతో భూ వివాదంపై రిటైర్డ్ జడ్జిపై బూతు పురాణం సంచలనంగా మారింది. వంద కోట్ల విలువైన భూమి విషయంలో తలెత్తిన వివాదమే ఈ ఫోన్ కాల్ సారాంశం. అయితే గత వైసీపీ ప్రభుత్వంపై ఎలాంటి ఆరోపణలు టీడీపీ అధినేత చంద్రబాబు చేశారో అదే తప్పిదం ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ కనపడుతున్నాయి. దీంతో రెండు ప్రభుత్వాలకు పెద్దగా తేడా ఏముందన్న ప్రశ్నలు జనాల్లో మెదులుతున్నాయి. పులివర్తి నాని తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అదీ చంద్రబాబు తొలిసారి పోటీ చేసి రాజకీయాల్లోకి వచ్చిన చంద్రగిరి నియోజకవర్గంలో గెలిచి సత్తా చాటారు. కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ టీడీపీకి గెలుపు దక్కలేదు. అలాంటి నియోజకవర్గంలో 2024లో పులివర్తి నాని ఆ బ్యాడ్ రికార్డును బద్దలు కొట్టి అందరి దృష్టిలో పడ్డారు. అక్కడ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత కొన్ని ఎన్నికలుగా గెలుస్తూ వస్తున్నారు. చంద్రగిరి తన అడ్డాగా చెవిరెడ్డి భావించారు. అలాంటి చోట గెలిచిన పులివర్తి నాని చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది. అయితే ఈ భూ వివాదంలో ఎందుకు ఇరుక్కున్నారన్నది ఇప్పటికీ టీడీపీ నాయకత్వానికి అర్థం కాని ప్రశ్నగానే ఉండిపోయింది. చంద్రబాబు, లోకేశ్ కు అత్యంత సన్నిహితుడిగా ముద్రపడినపులివర్తి నాని చంద్రగిరిలో తన పట్టును నిలుపుకునే ప్రయత్నం చేయాల్సి ఉంది. కానీ పులివర్తి నాని తొలిసారి గెలిచిన తర్వాత వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు పార్టీలోనూ చర్చనీయాంశంగా మారింది. ఒక కుటుంబానికి చెందిన భూమిని రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ స్థలం తమదేనని పులివర్తి నాని వర్గీయులు వాదిస్తున్నారు. తిరుపతిలో కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభవిజయవంతం కావడం చూసి ఓర్వలేక కొందరు ఇలా పులివర్తి నానిపై కుట్రలు పన్నుతున్నారని కూడా వారు ఆరోపిస్తున్నారు. కానీ అప్పటికే జరగాల్సిన డ్యామేజీ జరిగిపోయింది. ఒక వృద్ధ దంపతులు మీడియా ముందుకు రావడం, రిటైర్డ్ ఆర్డీవో కూడా ప్రెస్ మీట్ పెట్టి మరీ విషయాలను వెల్లడించడంతో టీడీపీకి ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబు సొంత జిల్లాలోనే భూ వివాదాలకు టీడీపీ నేతలు కేరాఫ్ గా మారుతుండటం కొంత పార్టీకి ఇబ్బందికరమైన పరిణామమేనని సీనియర్ నేతలు కూడా అంటున్నారు. మరి రానున్న కాలంలో ఎలాంటి పరిణామాలు జరుగుతాయన్నది చూడాలి.

# జడ శ్రవణ్ డబ్బులెలా వస్తున్నాయి..
# కలకలం రేపుతున్న వీడియో

గుంటూరు, జూలై 8, నిజమే.. మీరు చదివింది ముమ్మాటికి నిజమే. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. నేను కావాలని స్ప్రెడ్ చేస్తున్న ఫ్యాబ్రికేటెడ్ న్యూస్ అంతకంటే కాదు. ఈ విషయాన్ని స్వయంగా జడ శ్రావణ్ చెప్పారు. అది రికార్డు అయింది. యూట్యూబ్ ద్వారా బయటికి వచ్చింది. రకరకాల చర్చలకు కారణమైంది. అంతేకాదు, జడ శ్రవణ్ అసలు రంగు బయటపడుతోంది. కొద్దిరోజులుగా ఏపీ రాజకీయాలలో జడ శ్రవణ్ గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది కదా.. పైగా ఆయన ఓ మీటింగ్లో పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి.. పది ఫెయిల్ అయిన నువ్వు డిప్యూటీ సీఎం అవ్వంగా లేంది.. జడ్జి చదువుకున్న నేను డిప్యూటీ సీఎం కాకూడదా అంటూ ప్రశ్నించారు. వాస్తవానికి జడ్జి అనేది ఒక చదువు కాదు. అది ఒక ఉద్యోగం మాత్రమే. అనుభవం ద్వారానే అది ఇస్తారు. ఆ విషయాన్ని మర్చిపోయి శ్రవణ్ మాట్లాడారు. జనసేన నాయకుల చేతిలో తీవ్రస్థాయిలో విమర్శలకు గురయ్యారు. జడ శ్రవణ్ ఎప్పుడైతే ఆ విమర్శ చేశారో.. అప్పట్నుంచి జన సైనికుల చేతిలో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జడ శ్రవణ్ గురించి జనసేన నాయకులు కొత్త కొత్త వీడియోలు బయటపెడుతున్నారు.

జనసేన నాయకులుబయటపెట్టిన వీడి యో లలో ఒకటి మాత్రం సంచలనం కలిగిస్తోంది. ఆ వీడియో సోషల్ మీడియాలో బ్లాస్టింగ్ కు కారణమవుతోంది. ఆ వీడియోలో జడ శ్రవణ్ జగన్ గురించి చెప్పారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన మీద కేసులు వేయడానికి దాదాపు 25 కోట్ల వరకు శ్రావణ్ ఖర్చు పెట్టారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 500 కేసులు వేశానని శ్రావణ్ చెప్పుకొచ్చారు. దళిత వైద్యుడు సుధాకర్ చనిపోయినప్పుడు.. దళితుల హత్యలు జరిగినప్పుడు శ్రావణ్ ఏనాడు కూడా బయటికి రాలేదు. కనీసం బాధితుల తరఫున స్వరం కూడా వినిపించలేదు. అటువంటి వ్యక్తి 25 కోట్లు ఖర్చుపెట్టి 500 కేసులు వేసాడు అంటే నమ్మశక్యంగా లేదని జనసేన నాయకులు అంటున్నారు. తన వ్యక్తిగత జీవితంలో నిజాయితీని మాత్రమే నమ్ముకున్నానని పదేపదే చెప్పే శ్రావణ్.. 25 కోట్లు ఎలా ఖర్చు పెట్టారని.. ఆ నగదు ఎలా సమీకరించారని జనసేన నాయకులు ప్రశ్నిస్తున్నారు. పాటికి పదిసార్లు పవన్ కళ్యాణ్ ను విమర్శించే శ్రావణ్.. తాను 25 కోట్లు ఏ రూపంలో సంపాదించారో చెప్పాలని అడుగుతున్నారు. ఒక జడ్జిగా ప్రభుత్వం ఆయనకు అనేక రకాల సదుపాయాలు కల్పిస్తుందని.. జీతం కూడా భారీగానే ఇస్తుందని.. ఎంతటి భారీ జీతం ఇచ్చినప్పటికీ ఆ స్థాయిలో నగదు ఎలా సమీకరిస్తారని జనసేన నాయకులు అడుగుతున్నారు. మరి దీనికి జడ శ్రావణ్ ఎలాంటి సమాధానం చెప్తారో చూడాలి

# కాక్ రోచ్ ఈజ్ బ్యాక్

హైదరాబాద్, జూలై 8 సోషల్ మీడియాలో సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సీజేపీ ఎక్స్ ఖాతాను బ్లాక్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. నీట్ పునఃపరీక్ష పూర్తయిన నేపథ్యంలో ఖాతాను బ్లాక్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ కేసును జస్టిస్ స్వర్ణ కాంత శర్మ విచారించారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, నీట్ రీ-ఎగ్జామినేషన్ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో గందరగోళం తలెత్తకుండా ఉండేందుకే సీజేపీ ఎక్స్ ఖాతాను తాత్కాలికంగా బ్లాక్ చేసినట్లు కోర్టుకు తెలిపారు. లక్షలాది మంది విద్యార్థులు హాజరయ్యే జాతీయ స్థాయి పరీక్ష సమయంలో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే పోస్టులు పరీక్ష నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉందని కేంద్రం భావించిందని వివరించారు. కేంద్రం జారీ చేసిన బ్లాకింగ్ ఉత్తర్వును సవాల్ చేస్తూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరఫు న్యాయవాదులు, సోషల్ మీడియా ఖాతాను నిలిపివేయడం భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమని వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు, ప్రస్తుత పరిస్థితుల్లో ఖాతాను బ్లాక్ చేయడానికి ఎలాంటి కారణం లేదని తేల్చింది. నీట్ పునఃపరీక్ష ఇప్పటికే పూర్తయినందున కేంద్రం వ్యక్తం చేసిన ప్రాథమిక ఆందోళనకు ఇప్పుడు ప్రాధాన్యం లేదని పేర్కొంది.

కొనసాగుతున్న సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష

మరోవైపు, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కూడా కొనసాగుతోంది. జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో నిరసనకారులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయన బరువు 7.3 కిలోలు తగ్గినట్లు తాజా వైద్య నివేదికల్లో పేర్కొన్నారు. రక్తపోటు 102/61 ఎంఎంహెచ్‌జీగా, రక్తంలో గ్లూకోజ్ స్థాయి 68 ఎంజీ/డీఎల్‌గా నమోదైనట్లు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని నిర్వాహకులు వెల్లడించారు. దీర్ఘకాల నిరాహార దీక్ష ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నప్పటికీ, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిరసనకారులు స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు తాజా తీర్పుతో సీజేపీ ఎక్స్ ఖాతా పునరుద్ధరణకు మార్గం సుగమం కాగా, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రభుత్వ నియంత్రణ అధికారాలపై మరోసారి చర్చ ప్రారంభమైంది. కాగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు వివరించిన ప్రకారం, జూన్ 21న జరిగిన నీట్ రీ-టెస్ట్‌కు ముందు విద్యార్థుల్లో అనవసర ఆందోళనలు, అపోహలు వ్యాపించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ చర్య తీసుకుంది. పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన తెలిపారు. దాంతో మే 21న దాని అసలు ఎక్స్ ఖాతాను భారతదేశంలో నిలిపివేశారు. అనంతరం ఈ బృందం 'అసీఇఎతీసీజీఇష్ట్ర ఎబ ఃజీఇని' పేరుతో మరో కొత్త ఎక్స్ ఖాతాను ప్రారంభించింది. ప్రస్తుతం ఆ ఖాతాకు రెండు లక్షల 27 వేలకుపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# బెంగలూరు తరహాలో కోకాపేట నిర్మాణాలు

హైదరాబాద్, జూలై 8, పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ, కమర్షియల్ హబ్ శరవేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ నివేదికలు వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం.. కోకాపేట నియో-పోలిస్ ఫేజ్-2 లేఅవుట్లలో వాణిజ్య స్థలాల ధరలు చదరపు గజానికి ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు స్థాయి మార్కును తాకాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, బహుళ అంతస్తుల నిర్మాణాలకు లభిస్తున్న అనుమతులే ఇక్కడి భూములకు రెక్కలు రావడానికి ప్రధాన కారణం. ఒకప్పుడు బెంగళూరులోని ఎంజీ రోడ్ లేదా చెన్నైలోని ఓఎమ్ఆర్ ప్రాంతాలు దక్షిణాదిలోనే అత్యంత ఖరీదైన కమర్షియల్ స్థలాలుగా ఉండేవి. అయితే, గడిచిన కొద్దికాలంగా కోకాపేట పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రభుత్వ భూముల వేలం పాటలు , తాజా ప్రైవేట్ మార్కెట్ విశ్లేషణల ప్రకారం.. వాటన్నింటినీ వెనక్కి నెట్టి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఖరీదైన , అత్యున్నత స్థాయి వాణిజ్య హబ్‌గా కోకాపేట నియో-పోలిస్ అవతరించింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు ఇక్కడ తమ కార్యాలయాలను స్థాపించేందుకు పోటీ పడుతుండటంతో ల్యాండ్ వాల్యూస్ భారీగా పెరిగాయి. నియో-పోలిస్ లేఅవుట్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇక్కడ ఎలాంటి ఎత్తు పరిమితులు లేకుండా వందలాది అంతస్తులతో స్కై స్క్రాపర్ భవనాలను నిర్మించుకునే వెసులుబాటు ఉంది. దీనికి తోడు 100 నుండి 150 అడుగుల వెడల్పు గల ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , పవర్‌లైన్ నెట్‌వర్క్, ఔటర్ రింగ్ రోడ్డుకు నేరుగా ఉన్న కనెక్టివిటీ వంటి మల్టీ-బిలియన్ డాలర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇక్కడి భూములకు తిరుగులేని డిమాండ్‌ను తెచ్చిపెట్టాయి. ఈ వారం నమోదైన రికార్డు ధరలు పశ్చిమ హైదరాబాద్ శివార్ల రియల్ ఎస్టేట్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్ కు చాటిచెప్పాయి. ఈ స్థాయి రేట్లు కేవలం కమర్షియల్ ల్యాండ్స్ కే పరిమితం కాకుండా.. పరిసరాల్లోని నార్సింగి, గండిపేట, పుప్పాలగూడ వంటి మైక్రో-మార్కెట్లలోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు, లగ్జరీ విల్లాల ధరలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒకవైపు ఇన్వెస్టర్లకు ఇది భారీ లాభాలను తెచ్చిపెడుతున్నా.. సాధారణ, మధ్యతరగతి కొనుగోలుదారులకు పశ్చిమ హైదరాబాద్ ప్రాపర్టీలు మరింత భారంగా మారనున్నాయి

# గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో ఓవైసీ వ్యూహం..

హైదరాబాద్, జూలై 8, ఎం ఐ ఎం చీఫ్? అసదుద్దీన్ ఓవైసీ చాలా రోజుల తర్వాత హైదరాబాద్ లో చిచ్చు రాజేశాడు. సోషల్ మీడియా వేదికగా సౌత్, వెస్ట్ హైదరాబాద్ నుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు మార్చడం అన్యాయమని, ఇది సాధారణ ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతోందని వ్యాఖ్యానించారు. గుడిమాల్కాపూర్ మార్కెట్ తరలింపును ఆధారంగా చేసుకుని, నగరంలోని వివిధ జోన్ల మధ్య వివక్ష ఉందనే పెద్ద అంశాన్ని తెరపైకి తెచ్చారు. పాతనగరం సౌత్ పరిధిలోకి, మెహదీపట్నం-కార్వాన్ పరిసరాలు వెస్ట్ పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయాలు ప్రాంతాల మధ్య అసమానతను పెంచుతున్నాయని, స్థానికుల భావోద్వేగాలను రెచ్చగొట్టాడు.ఇటీవలి సంవత్సరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, శాంతిభద్రతను మెరుగుపరచడం, శివారు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన కార్యాలయాలు, విభాగాలను రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కొత్త భవనాలకు, తూర్పు-ఉత్తర శివార్లకు మార్చింది. ఇందులో కలెక్టరేట్ సంబంధిత విభాగాలు, వక్ఫ్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయాలు, పోలీస్ నిర్వహణ కార్యాలయాలు, మార్కెటింగ్ శాఖ నోడల్ కార్యాలయాలు ఉన్నాయి. పాతనగరంలోని ఇరుకైన రోడ్లు, అధిక జనసాంద్రత వల్ల రోజూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొత్త ప్రాంతాల్లో విశాలమైన రోడ్లు, మెరుగైన కనెక్టివిటీ, ఆధునిక సౌకర్యాలు ఉండటం వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. శివార్ల అభివృద్ధి ద్వారా నగరం మొత్తం సమతుల్యంగా వృద్ధి చెందాలనేది లక్ష్యం.ఓవైసీ ఇలా జోన్ల వారీగా అసంతృప్తిని బయటపెడుతున్నారనేది బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయి. పాతనగరం ఎంఐఎంకు ఎప్పటి నుంచో బలమైన ఆధారం. అయితే వెస్ట్ జోన్‌లో ఐటీ కారిడార్ విస్తరణ వల్ల మెహదీపట్నం, కార్వాన్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాల్లో జనాభా మార్పులు పార్టీకి కొత్త సవాళ్లను తెస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగులు, కుటుంబాలు నివసించడం వల్ల స్థానిక సంప్రదాయ ఓటర్ల నిష్పత్తి మారుతోంది. ఈ ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు లేదా వ్యాపార కేంద్రాలు శివార్లకు తరలిపోతే, స్థానిక మైనారిటీల ఆర్థిక వనరులు దెబ్బతినడమే కాక, చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు ప్రభావితమవుతారు. గుడిమాల్కాపూర్ వంటి సాంప్రదాయ మార్కెట్లు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవి. అందుకే ప్రభుత్వం సౌత్, వెస్ట్ హైదరాబాద్‌ను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందనే భావోద్వేగ అంశాన్ని ఉపయోగిస్తున్నారు.సాధారణ పరిపాలనా మార్పులను కూడా ప్రాంతీయ వివక్షగా చిత్రీకరించడం ద్వారా, పాతనగరంలోని కొత్త ఓటర్లను, వెస్ట్ హైదరాబాద్‌లోని వ్యాపార వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకం చేయాలనేది ఓవైసీ ప్రధాన ప్రణాళిక. నగర అభివృద్ధి అంతా హైటెక్ సిటీ లేదా ఉత్తర హైదరాబాద్ వైపు మాత్రమే జరుగుతోందని, సౌత్-వెస్ట్ ప్రాంతాలను పాలకులు వదిలేస్తున్నారని బలంగా ప్రచారం చేసి, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకును రక్షించుకోవడానికి ఈ భౌగోళిక వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధానం ద్వారా స్థానిక సంఘాల్లో ఐక్యతను పెంపొందించి, ప్రత్యర్థి పార్టీల ప్రభావాన్ని తగ్గించాలనేది ఓవైసీ లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ వివాదం మరింత రాజకీయ దుమారానికి దారితీసే అవకాశం ఉంది. స్థానిక సంఘాల నుంచి నిరసనలు, ప్రజా ఉద్యమాలు రావచ్చు. ఇదే సమయంలో ప్రభుత్వం మరోవైపు నగరం మొత్తం అభివృద్ధిని నొక్కి చెప్పి, తరలింపు నిర్ణయాలను సమర్థించవచ్చు. ఓవైసీ ఈ అంశాన్ని ఎక్కువగా ఉపయోగిస్తే, ఎన్నికల సమయంలో ఓటర్ల మధ్య చర్చలు ఎక్కువవుతాయి. ఈ చర్చ నగర అభివృద్ధి, ప్రాంతీయ సమతుల్యత, రాజకీయ వ్యూహాల మధ్య సంబంధాన్ని స్పష్టం చేస్తోంది.

# మర్పల్లి పార్టీ కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి శ్రీఘ్వ ణతీ వైస్ రాజశేఖరరెడ్డి జయంతి

## స్పీకర్ ఆదేశాల మేరకు కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు కేక్ కటింగ్ కార్యక్రమంలో పెద్దలు సుభాష్ యాదవ్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, మర్పల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ రఫీ యో దిన్, పట్లూర్ సర్పంచ్ పరశురాం, మరియు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జూలై-8, ప్రజాబలం ప్రతినిధి** :ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన





దరఖాస్తులను ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత విధానంలో ఎల్-1, ఎల్-2, ఎల్-3 కేటగిరీలుగా విభజించిందన్నారు. ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ గృహానికి అర్హులైన వారు ఎల్-1 జాబితాలో ఉంటారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సిఫారసు చేసిన ఎల్-1 దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా గెజిటెడ్ అధికారులు పరిశీలిస్తారని, అర్హత నిర్ధారణ అనంతరం మున్సిపల్ కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు చేరుతాయని తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే మంజూరు ఉత్తర్వులు జారీ అవుతాయని, మొత్తం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎల్-1 జాబితాలోని 449 మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అయితే వారిలో కేవలం 184 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. ధర్మారం ప్రాంతంలో నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండగా, రామగుండం ప్రాంతంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదన్నారు. మంజూరైన లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఇల్లు మంజూరైన 45 రోజులలోపు నిర్మాణం ప్రారంభించకపోతే మంజూరును రద్దు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే రద్దు చేసే ముందు సంబంధిత ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, అనంతరం కూడా నిర్మాణం ప్రారంభించకపోతే ఆ ఇళ్లను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్ రవీందర్ రావు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు క్యూ కడుతున్న ఇంటర్నేషనల్ వర్శిటీలు..

హైదరాబాద్, జూలై 8, తెలంగాణ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారబోతుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 15 విదేశీ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇప్పటికే అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో, యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ లండన్ యూజీసీకి దరఖాస్తు చేసుకోగా.. మరికొన్ని వర్సిటీలు సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ విదేశీ క్యాంపస్‌ల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడంతో పాటు, మేధో వలసలు తగ్గి స్థానికంగానే ఉద్యోగ, పరిశోధన అవకాశాలు లభించనున్నాయి.ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ రంగాల్లో అంతర్జాతీయంగా దూసుకుపోతున్న హైదరాబాద్ నగరం త్వరలోనే అంతర్జాతీయ ఉన్నత విద్యా రంగానికి కూడా గ్లోబల్ హబ్‌గా మారబోతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం 2020తో పాటు, యూజీసీ ప్రకటించిన నూతన సడలింపులు భారత్‌లో విదేశీ వర్సిటీల ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేశాయి. ఈ అనుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుంటూ వివిధ దేశాలకు చెందిన సుమారు 15 ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి క్యూ కడుతున్నాయి. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఉన్న అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, శాంతిభద్రతలు, నివాసయోగ్యమైన వాతావరణం అంతర్జాతీయ సంస్థలను ఇటువైపు ఆకర్షిస్తున్నాయి.ఇప్పటికే ఈ ప్రక్రియలో భాగంగా అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో, యూకేకు చెందిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తమ క్యాంపస్‌ల ఏర్పాటు కోసం యూజీసీకి అధికారికంగా దరఖాస్తులు కూడా చేసుకున్నాయి. ప్రస్తుతానికి ఈ విశ్వవిద్యాలయాలన్నీ ప్రైవేట్ భాగస్వామ్యంతోనే స్వతంత్ర ప్రాంగణాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన ఒక ప్రముఖ వర్సిటీ వచ్చే విద్యాసంవత్సరం నుంచే క్లాసులు ప్రారంభించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం ఐటీ కారిడార్ గచ్చిబౌలిలోని ఒక భారీ కమర్షియల్ టవర్‌లో కొన్ని అంతస్తులను లీజుకు తీసుకునేందుకు ప్రభుత్వ వర్గాలతో చర్చలు జరుపుతోంది. తాత్కాలికంగా ఇక్కడ ప్రారంభించి భవిష్యత్తులో ప్రయోగశాలలు, స్పోర్ట్స్ అకాడమీలతో కూడిన శాశ్వత క్యాంపస్‌ల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది.మరికొన్ని టాప్ వర్సిటీలు కూడా క్యాంపస్‌ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికాకు చెందిన పర్డ్యూ యూనివర్సిటీ, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ప్రతినిధులు ఇప్పటికే ప్రభుత్వ ఉన్నతాధికారులతో ప్రాథమిక సంప్రదింపులు పూర్తి చేశారు. అదేవిధంగా.. యూకేకు చెందిన బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ, ఆస్ట్రేలియాకు చెందిన వెస్టన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం ఇక్కడ ప్రత్యేకంగా క్రీడలు, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన స్పెషలైజ్డ్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. వీటితో పాటు న్యూ కాజిల్ యూనివర్సిటీ, చిచెస్టర్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హెర్ట్‌ఫోర్డ్‌షైర్, న్యూజిలాండ్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ వైకాటో ప్రతినిధులు కూడా విద్యాశాఖ ఉన్నతాధికారులను కలిసి తమ ప్రతిపాదనలను సమర్పించారు.తెలంగాణ నుంచి ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల కోసం వేల సంఖ్యలో విద్యార్థులు కోట్లాది రూపాయల ధనాన్ని వెచ్చించి అమెరికా, యూకే, కెనడా వంటి దేశాలకు వలస వెళు తున్నారు. అంతర్జాతీయ స్థాయి విద్య ఇక్కడే అందుబాటులోకి రావడం వల్ల అక్కడకు వెళ్లే అవసరం ఉండదు. ఈ క్యాంపస్‌ల నిర్మాణాల ద్వారా రాష్ట్రంలోకి భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రానున్నాయి. అంతేకాకుండా, బోధన, బోధనేతర రంగాల్లో, ఐటీ సపోర్ట్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పరిశ్రమలకు సమీపంలో ఈ క్యాంపస్‌లు ఉండటం వల్ల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ కార్పొరేట్ ప్రాజెక్టులు సులభంగా దక్కుతాయి.పరిశోధనల విషయానికొస్తే, విదేశీ వర్సిటీలు కేటాయించే భారీ రీసెర్చ్ ఫండ్స్ స్థానిక పీహెచ్‌డీ విద్యార్థులకు వరంగా మారనున్నాయి. హైదరాబాద్‌లోని ఐఐటీ, బిట్స్ పిలానీ, సెంట్రల్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి ఈ గ్లోబల్ వర్సిటీలు సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశం ఉంది.

# వాజేడు మండలం దూలాపురం జలపాతం (వాటర్ ఫాల్స్) లో ఒకరు గల్లంతు..



నిషేదించిన జలపాతంలో పడి యువకుడు మృతి..

ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 08

సిద్దిపేట జిల్లా కు చెందిన యాద వైభవ్ (22) గా గుర్తింపు..

డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చిన పర్యటకులు..

సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని జాలారుల సాయంతో మృతదేహం లభ్యం..

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాజేడు ప్రభుత్వాసుపత్రికి తరలింపు.. వాజేడు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు..

# సెంటిమెంట్ తో కమలం వ్యూహం...

హైదరాబాద్, జూలై 8, తెలంగాణ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ పర్యటన తర్వాత కొంత నేతల్లో సమన్వయం కనిపిస్తుంది. అలాగే సెంటిమెంట్ ను రగిలించాలని బీజేపీ నేతలు ఈ ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్లు అర్థమవుతుంది. తాజాగా బీజేపీ రాష్ట్ర నేతలు ఎంఐఎం, హైడ్రా ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. బీజేపీ చేస్తున్న విమర్శలకు ఎంఐఎం ప్రతి విమర్శలు చేస్తూ కమలం పార్టీ ట్రాప్ లో పడినట్లు కనిపిస్తుంది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే పతంగి పార్టీ విమర్శలతో బీజేపీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.. హైడ్రాను ముందర పెట్టి బీజేపీ విమర్శలకు గత కొద్ది రోజులుగా దిగుతోంది. హైడ్రా కేవలం సామాన్యులు, పేదలు జోలికి మాత్రమే పోతుందని, ఎంఐఎం నేతల ఆక్రమణల జోలికి వెళ్లడం లేదని ఆరోపిస్తుంది. బీజేపీ చీఫ్ రామ్ చందర్ రావు తో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా హైడ్రాపై వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, ఎంఐఎంకు చెందిన ఆక్రమణల జోలికి వెళ్లడం లేదని బీజేపీ నేతలు ఆరోపించారు. ఫాతిమా కళాశాలను ఆక్రమించి నిర్మించారని, దానిని కూల్చివేయడంలో హైడ్రా అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారని ప్రశ్నించారు. కేవలం పేదల ఇళ్లను కూల్చివేయడానికే హైడ్రాను ఏర్పాటు చేసినట్లుందని అభిప్రాయపడ్డారు. హైడ్రా కొందరి నిర్మాణాలనే కూల్చివేస్తుందని, హైకోర్టు ఎన్ని తీర్పులు చెప్పినా హైడ్రా మాత్రం తన వైఖరిలో మాత్రం మార్పు తీ రావడం లేదని బీజేపీ నేతలు అంటున్నారు.. దీనికి ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. తమను భయపెట్టాలని కొందరు చూస్తున్నారని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. ఎంఐఎంకు చెందిన విద్యాసంస్థలను కూల్చివేస్తామని కొందరు బెదిరిస్తున్నారని, కానీ ఇలాంటి బెదిరింపులకు తాము భయపడేది లేదని తెలిపారు. ఫాతిమా కళాశాలపై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ స్పందించారు. తమ విద్యాసంస్థను ఎలా కాపాడు కోవాలో తమకు తెలుసునని అన్నారు. ఒక విద్యాసంస్థను కూల్చివేస్తే వంద విద్యాసంస్థలు నిర్మిస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పారు. తమను బెదిరించి లొంగదీసుకోవాలని భావించడం అవివేకమని అన్నారు. దీంతో గ్రేటర్ ఎన్నికల వేళ సెంటిమెంట్ రగిలి హైదరాబాద్ మున్సిపల్ నగర పరిధిలో ఎక్కువ ఓటు బ్యాంకును సొంతం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి బీజేపీ ఈ వ్యూహంతో ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందన్నది చూడాల్సి ఉంది.

# మూడు నెలలు ఇరిగేషన్ శాఖ నాకప్పగించు.. నీళ్లు తేకపోతే రాజకీయ సన్యాసం చేస్తా: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్.


**లక్ష క్యూసెక్కుల వరద ఉన్నా మోటార్లు ఎందుకు ఆన్ చేయరు? సమ్మక్క బ్యారేజి వద్ద పుష్కలంగా నీళ్లున్నా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో చెరువులు ఎండిపోతున్నా రైతుల నోట్లో మట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**

**తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు లేవని చెప్పింది జబెజ.. అనుమతి ఆపింది మీ కాంగ్రెస్ ప్రభుత్వమే. 152 మీటర్లకు కాంగ్రెస్ అనుమతి తెచ్చినట్లు ఒక్క లెటర్ చూపించినా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.**

**7 వేల కోట్లు కొట్టుకుపోయిన పోలవరం సీఈఓనే.. ఇక్కడ చీఋూూ కమిటీ చైర్మనా? పోలవరంలో వేల కోట్ల నష్టం జరిగితే కళ్లు మూసుకున్న కేంద్రం, కరెక్ట్‌గా ఎన్నికల ముందే మేడిగడ్డపై రిపోర్టులు ఇప్పించడం రాజకీయ కుట్ర కాదా?**

**15 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకుని నిలబడ్డ కాళేశ్వరం. కానీ, మీ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలోనే సుంకిశాల గోడలు కూలాయి, వట్టెం పంప్ హౌస్ మునిగింది, పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది.**

**కాళేశ్వరం అంటే కేవలం ఒక్క మేడిగడ్డ కాదు 3 బ్యారేజీలు, 21 పంప్ హౌజ్‌లు, 15 రిజర్వాయర్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్‌తో నిర్మించిన మహాద్భుతం. అబద్ధాల పవర్ పాయింట్లతో ప్రాజెక్టును బద్నాం చేయడం మానుకోవాలి.**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై నిన్న చేసిన విమర్శలను, అబద్ధపు ప్రచారాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను, ఆధారాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి అసమర్థతను ఎండగట్టారు.

మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కామెంట్స్..

ఎల్ నినో ప్రభావంతో ప్రపంచమంతా చుక్క చుక్క నీటిని ఒడిసిపడుతుంటే, రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నా గోదావరి జలాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృధాగా కిందికి జారవిడుస్తున్నారు.

గోదావరి నదిలో సమ్మక్క బ్యారేజి దగ్గర ఈ నిమిషం లక్ష క్యూసెక్కుల వరద ఉంటే, దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా కేవలం 2,542 క్యూసెక్కుల నీటిని మాత్రమే ఎందుకు లిఫ్ట్ చేస్తున్నారు?

అవకాశం ఉన్నా నీటిని ఎందుకు పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేయడం లేదు?

సమ్మక్క బ్యారేజి వద్ద 76 మీటర్ల ఎత్తులో నీళ్లు ఉన్నాయి. 71 మీటర్ల వద్దే దేవాదుల మోటార్లు నడపొచ్చు. అయినా మోటార్లు ఆన్ చేయకపోవడం ముమ్మాటికీ ప్రభుత్వ క్రిమినల్ నెగ్లిజెన్సే. బ్యారేజ్ ఏమీ కూలిపోలేదు కదా.. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి రెడీగా ఉన్నా మోటార్లు ఆన్ చేయడానికి ప్రభుత్వానికి వచ్చిన సమస్య ఏంటి? ఎవరికి గురుదక్షిణ చెల్లించుకోవడానికి రైతుల పొలాలను ఎండబెడుతున్నారు?

గోదావరిలో ఇంత వరద ఉన్నా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 75 నుంచి 80 శాతం చెరువులు ఎండిపోయి ఎడారిలా మారుతున్నాయి. ఇద్దరు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపరు?

సమ్మక్క బ్యారేజిపై చర్చకు అసెంబ్లీ పెడతారా? నేను సిద్ధంగా ఉన్నాను.

అబద్ధాలకు నోబెల్ బహుమతి ఉంటే అది రేవంత్ రెడ్డికే వస్తుంది. ఆయన పేరును అనుముల రేవంత్ రెడ్డికి బదులు అబద్ధాల రేవంత్ రెడ్డి' అని మార్చుకుంటే సరిపోతుంది.

తుమ్మిడిహెట్టికి కాంగ్రెస్ హయాంలోనే అనుమతులు వచ్చాయని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు.

ఢిల్లీలో, మహారాష్ట్రలో, ఆంధ్రాలో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా సీడబ్ల్యూసీ అనుమతి ఎందుకు రాలేదు? 8 ఏండ్లలో అక్కడ తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు?

తుమ్మిడిహెట్టికి 6000 కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారు. పనులు జరగకుండానే సర్వేలు, మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో 2328 కోట్ల రూపాయలను పందికొక్కుల్లా మెక్కారు.

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక, నీటిపారుదల మంత్రిగా నేను మహారాష్ట్రకు వెళితే.. 8 ఏండ్లు మీ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడే అనుమతి ఇవ్వలేదు, ఇప్పుడు మీకెలా ఇస్తాం అని అక్కడి మంత్రి నా ముఖం మీదే చెప్పారు.

ఆ తర్వాత బీజేపీ వచ్చాక కూడా కేసీఆర్ గారు, విద్యాసాగర్ రావు గారు, మేము ఎన్నోసార్లు వెళ్లి బతిమిలాడినా వారు 152 మీటర్లకు ససేమీరా అన్నారు. మీరు అధికారంలోకి వచ్చి మూడు మూడేళ్లు అవుతోంది.

తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్రకు వెళ్లి ఎన్నిసార్లు మాట్లాడారు? మీకు తెలంగాణ పట్ల ప్రేమ లేదు, చేతలు శూన్యం.

తుమ్మిడిహెట్టి వద్ద 160 టీఎంసీల నీళ్లు లేవని, కేవలం 102 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని సీడబ్ల్యూసీ స్వయంగా లేఖ రాసింది.

తుమ్మిడిహెట్టి దగ్గర 152 మీటర్లకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చినట్లు ఒక్క ఆధారం, ఒక్క లెటర్ బయటపెట్టినా.. నేను ఇప్పుడే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.

లేదంటే రేవంత్ రెడ్డి అబద్ధం చెప్పినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

కాంగ్రెస్ అంటేనే కరెప్షన్.. కాంగ్రెస్ డీఎన్ఏలోనే కరెప్షన్ ఉంది. మీరు అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమే.

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఔూ్రూజూూ నీటి లభ్యతను అధ్యయనం చేసి మేడిగడ్డను సూచించింది.

రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ కూడా మేడిగడ్డ దగ్గర నీటి లభ్యత ఉందని, బ్యారేజ్ కట్టొచ్చని చెప్పింది. అయితే మిడ్ మానేరుకు నేరుగా నీళ్లు తీసుకుపోలేము, మధ్యలో కోల్ మైన్స్ ఉన్నాయని సూచించింది తప్ప ప్రాజెక్టే కట్టొద్దని చెప్పలేదు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ప్రాజెక్ట్. మొత్తం 18 కేంద్ర సంస్థల నుండి దీనికి అనుమతులు వచ్చాయి.

ప్రాజెక్టు నీటి వినియోగం 160 టీఎంసీల నుండి 240 టీఎంసీలకు పెరిగింది. ఆయకట్టు 16 లక్షల నుండి 37 లక్షలకు పెరిగింది.

ప్రాణహితలో ఎకరాకు 2 లక్షలు నష్టపరిహారం ఇస్తే, మేము 16 లక్షలు ఇచ్చాము. జలాశయాల సామర్థ్యం 141 టీఎంసీలకు పెంచాము. ఇవన్నీ పెరిగినప్పుడు ప్రాజెక్ట్ ఖర్చు ఎందుకు పెరగదు.

కొడంగల్ – నారాయణపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును గతంలో 1400 కోట్లతో జీవో ఇస్తే.. ఇప్పుడు దాన్ని 4350 కోట్లకు ఎందుకు పెంచారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

కాళేశ్వరమే లేకుంటే మూసీకి నీళ్లు ఎక్కడి నుండి తెస్తావు రేవంత్ రెడ్డి? కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదు.

అందులో 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1531 కిలోమీటర్ల కాలువలు ఉన్నాయి. దాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పిల్లర్లు కుంగితే, మీ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సుంకిశాల కూలిపోయింది, ఖమ్మంలో పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది, వట్టెం పంప్ హౌస్ మునిగిపోయింది.

పెద్దపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో చెక్ డ్యాములను బాంబులు పెట్టి పేల్చారు.

తుమ్మిడిహెట్టి కట్టి అక్కడినుంచి సుందిళ్లకు, సుందిళ్ల నుంచి ఎల్లంపల్లికి నీటిని పంప్ చేస్తామంటున్నారు.

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ కొట్టుకుపోయాయని మీరే అంటున్నారు కదా.. ప్రాజెక్టులు కొట్టుకుపోతే మళ్లీ సుందిళ్లకు నీటిని ఎలా తరలిస్తారు? దీన్నిబట్టే మీ చేతల్లో చిత్తశుద్ధి లేదని, కేవలం బద్నామ్ చేయడమే మీ లక్ష్యమని స్పష్టమవుతోంది.

పోలవరం అథారిటీ సీఈఓగా ఉన్నప్పుడు పదిసార్లు డ్యామ్ కొట్టుకపోయి 7 వేల కోట్లు వృధా కావడానికి కారణమైన చంద్రశేఖర్ అయ్యర్ గారే.. మేడిగడ్డ మీద చీఋూూ రిపోర్ట్ ఇచ్చారు. పదిసార్లు కూలిన పోలవరం వద్దకు ఇప్పటివరకు ఎన్డీఎస్ఏ ఎందుకు పోలేదు? తెలంగాణకే ఎందుకు వస్తారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కరెక్ట్ గా ఎన్నికల ముందే ఆగమేఘాల మీద వచ్చి రిపోర్ట్ ఇచ్చిపోతారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 31 నెలలు కావొస్తోంది. ఇప్పటివరకు టెస్టులే చేయలేదు, రిపేర్లు ఎప్పుడు చేస్తావు.

ఇంకో ఏడాది అయితే నువ్వు గద్దె దిగడం ఖాయం, కేసీఆర్ సీఎం అవ్వడం ఖాయం.

ఆ తర్వాత మేడిగడ్డ బరాబర్ రిపేర్ చేసి తెలంగాణకు నీళ్లు అందిస్తాం.

గోదావరిలో నీళ్లే లేవు, స్విచ్ ఒత్తు అంటే ఎట్లా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఎల్ నినో వచ్చినా, కరువు వచ్చినా తెలంగాణలో నీళ్లు ఉండే ఒకే ఒక్క ప్రాంతం మేడిగడ్డ.

ఇప్పుడు మేడిగడ్డ దగ్గర 7.5 టీఎంసీల నీళ్లు వృధాగా పోతున్నాయి. ఆ నీటిని ఒడిసి పడితే రాష్ట్రం అంతా సస్యశ్యామలం చేయొచ్చు. కన్నెపల్లి మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా సూటి సవాల్:

నీకు కేసీఆర్ గారు అవసరం లేదు.. నేను చాలు. నాకు ఒక్క మూడు నెలలు ఇరిగేషన్ శాఖ అప్పగించు.. నీళ్లు ఎలా తేవాలో నేను చూపిస్తా.

ఒకవేళ నీళ్లు తేకపోతే శాశ్వతంగా నేను రాజకీయాల నుండి తప్పుకుంటా.. ఇందుకు నువ్వు సిద్ధమేనా?

## వర్షాకాలంలో ముంపు ముప్పు నివారణకు చర్యలు

### 40 వ డివిజన్ ఎల్ బి నగర్ లో కార్పొరేటర్ కజంపురం జయప్రద రాజేందర్ తో పర్యటించిన మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై-8, ప్రజాబలం ప్రతినిధి :** వర్షాకాలంలో ముంపు ముప్పు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా బుధవారం 40 వ డివిజన్ ఎల్ బి నగర్ లో స్థానిక కార్పొరేటర్ కజంపురం జయప్రద రాజేందర్, అదనపు కలెక్టర్, కమిషనర్ జె.అరుణ శ్రీ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా నిర్వహిస్తున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో ఏళ్ల తరబడి కాలువల్లో నిలిచి ఉన్న పూడికను తొలగించి వరద నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. తద్వారా చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్ళు వచ్చే ప్రమాదం తప్పిందని అన్నారు. ఎల్ బి నగర్ లో కాలువపై ఆక్రమణల కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతున్న నేపథ్యంలో వాటిని ఈ కార్యక్రమంలో తొలగించడం జరిగిందని అన్నారు. ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు రోడ్డును ఆక్రమించి వేసిన పందిళ్ళు, గద్దెలు, గోడలు తొలగించడం జరిగిందని అన్నారు. రామగుండంను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ఎంఎల్ఏ ప్రయత్నం చేస్తుంటే వీధులు అపరిశుభ్రంగా ఉంచుకోవడం సరికాదన్నారు. నెలకు రూ 50/- చెల్లించి మున్సిపల్ వాహనానికే అందించి సహకరించాలని కోరారు. చెత్త బయట పడ వేసి అనారోగ్య పరిస్థితులు నెలకొనడానికి కారణమవుతున్న వారికి జరిమానాలతో పాటు ప్రభుత్వ సేవలు కూడా నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. లి అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పూడిక తొలగింపు పనులు చేపట్టామని అన్నారు . నలభయవ డివిజన్ ఎల్ బి నగర్ లో కాలువల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని అన్నారు. అన్ని డివిజన్ లలోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రతి వీధిలో అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు వెళ్ళేలా వీధులు వెడల్పు చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మార్కాపురి సూర్య, చిదురాల నాగరాజు, షేక్ బాబు మియా, గట్ల రమేష్ నగర పాలక సంస్థ ఎఇ మీర్, టిపిఎస్ నవీన్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి మెప్మా సిఓ శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులకొనుగోలులో కొత్త విధానం

### పైలెట్ ప్రాతిపదికన ఎరువుల కొనుగోలు యాప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూలై 8 (ప్రజాబలం):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో పైలెట్ ప్రాతిపదికన అమలు చేస్తున్న ఆన్‌లైన్ ఎరువుల కొనుగోలు విధానాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బుధవారం శామీర్‌పేట్‌లో ఆకస్మికంగా పరిశీలించారు.

శామీర్‌పేట్‌లోని షేక్ చాంద్ ఎరువుల దుకాణాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్" యాప్ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆన్‌లైన్ ద్వారా ఎరువులను ఎలా బుక్ చేసుకోవాలి, కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుందనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకుని, యాప్ ద్వారానే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ యాప్ ద్వారా 3,598 ఎరువుల బుకింగ్‌లు నమోదయ్యాయని, వాటి ద్వారా 753 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్, మండలంలోని ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## 2బీహెచ్‌కే దుకాణాల వేలం వేదిక మార్పు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై8:** జీహెచ్ఎంసీ నిర్మించిన 2బీహెచ్‌కే కాలనీల్లోని ఖాళీ వాణిజ్య దుకాణాల విక్రయానికి నిర్వహించే వేలం వేదికను భారీ వర్షాల కారణంగా మార్చినట్లు అధికారులు తెలిపారు. ఈ వేలం గురువారం (జూలై 9) ఉదయం 9.30 గంటలకు జరగనుంది. తొలుత మల్కాజ్‌గిరి డివిజన్‌లోని ఆర్‌డీఓ కార్యాలయంలో నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా అల్వాల్‌లోని లిపంచశీల్ ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లి, హైటెన్షన్ లైన్ రోడ్డుకు వేదికను మార్చినట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలిచిన ఆసక్తిగల బిడ్డర్లు కొత్త వేదికకు హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం లి9603013290, 7981723522, 97046701690లి నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం.




**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 08**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం బుధవారం రోజున డిగ్రీలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు "ఓరియంటేషన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి.రేణుక అధ్యక్షత వహించి, విద్యార్థులకు సిలబస్ గురించి, కొత్తగా వచ్చిన వివిధ కోర్సుల గురించి సెమిస్టర్ విధానం గురించి విద్య ప్రణాళికలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, డి.నవీన్, సి ఎచ్. వెంకటయ్య, డాక్టర్,పి .జ్యోతి, కనీస్ ఫాతిమ, సంపత్, రమేష్, జీవవేణి, శ్రీధర్, రాజశేఖర్, భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 08 ములుగు**బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు.గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు.

అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి :: ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 08 ములుగు** రైతులకు అవసరమైన యూరియా ఎరువులను సకాలంలో అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్ సేవను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందస్తుగా యూరియా బస్తాలను బుక్ చేసుకోవాలని,

ఇప్పటికే పలువురు రైతులు ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకుంటున్నారని తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ చేసే విధానం తెలియని రైతులు తమ సమీప మీసేవ కేంద్రాన్ని సందర్శించి సులభంగా యూరియా బస్తాలను బుక్ చేసుకోవచ్చున్నారు.యూరియా బుకింగ్ కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ ప్రతితో పాటు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలను మీసేవ కేంద్రంలో సమర్పించాలని తెలిపారు. వివరాలను నమోదు చేసిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించిన మేరకు యూరియా బస్తాలను బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, బుకింగ్ పూర్తయ్యాక యూరియా బుకింగ్ ఐడీతో కూడిన రసీదును రైతులకు అందజేస్తారని పేర్కొన్నారు.

పోడు పట్టాలు కలిగిన రైతులు కూడా ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సేవల అమలుపై జిల్లా వ్యాప్తంగా మీసేవ కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ అందించినట్లు చెప్పారు.

ప్రభుత్వం ఈ సేవకు రూ.10 సేవా రుసుము నిర్ణయించినందున రైతులు నిర్ణీత రుసుము చెల్లించి ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు.

మొబైల్ నంబర్ మార్పు చేసుకోవాలనుకునే రైతులు, కౌలు రైతులు యూరియా బుకింగ్ చేసుకోవాలనుకుంటే సంబంధిత రైతు వేదికలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ను సంప్రదించి మొబైల్ నంబర్ మార్పు, కౌలు రైతుగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చన్నారు. అసలు పట్టాదారు అనుమతితో కౌలు రైతులు కూడా యూరియా బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు.

డిజిటల్ సంతకం పూర్తికాని భూములు కలిగిన పట్టాదారు రైతులు కూడా తమ ఆధార్ నంబర్ ఆధారంగా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్ కు ఉపముఖ్యమంత్రి భట్టి ఘన నివాళులు

హైదరాబాద్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు.

భట్టి మాట్లాడుతూ నమస్తే అక్కా, నమస్తే చెల్లి…" అంటూ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులని అన్నారు.

రైతు పక్షపాతిగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదల ప్రాణాలు నిలబెట్టిన 'ఆరోగ్యశ్రీ', నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన 'ఫీజు రీయింబర్స్ మెంట్', బీడు భూములకు ప్రాణం పోసిన 'జలయజ్ఞం'.. ఇలా ఆయన వేసిన ప్రతి అడుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన 'ఇందిరమ్మ రాజ్యాన్ని' పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన మాకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. దు ఆయనతో కలిసి నడిచిన క్షణాలు, ఆయన వద్ద నేర్చుకున్న ప్రజాసేవా పాఠాలు నా రాజకీయ ప్రస్థానంలో ఎప్పటికీ మరువలేనివి. ఆ మహానేత ఆశయ సాధనకై మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని అన్నారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాలవేసి నివాళర్పించిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డీనేటర్ నిర్మల్‌కూమార్ యాదవ్ ,గోవింద్ రాజ్, సురేష్‌గౌడ్ ,సీతారాంయాదవ్ తదితరులు

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన :: ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి




**గోవిందరావుపేట్ ప్రజాబలం ప్రతినిధి జులై 08 ములుగు** బుధవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి, కర్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సందర్శించి, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, బీఎల్‌వో యాప్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ఇంటింటికీ పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సేకరించి, బీఎల్‌వో యాప్‌లో త్వరితగతిన నమోదు పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.

ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సంబంధిత ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరిటీ వెంకట్రావు జన్మదిన సందర్భంగా శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు : యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూలై 8** ఊరిటీ వెంకట్రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారా నగర్ శివాజీ నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గల శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. అన్నప్రసాదాలు కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో పాల్గొని ఊరిటీ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలిపినారు యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ భేరి రామచంద్ర యాదవ్ కట్ట మైసమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఇంకా ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిల్డర్ రాఘవరావు, కుశాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బీసీ నాయకులు సుధాకర్, మరియు పెద్ద త్తున ప్రజా ప్రతినిధులు మహిళా సోదరులు యువజన నాయకులు పాల్గొన్నారు

# ఈ నెల 16 నుంచి 18 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నంకీన్ కన్వెన్షన్

హైదరాబాద్ దేశంలోని రూ.1.5 లక్షల కోట్ల విలువైన మిఠాయి- నంకీన్ పరిశ్రమకు చెందిన అతిపెద్ద వ్యాపారాల్లో ఒక్కటైన వరల్డ్ మిఠాయి నంకీన్ కన్వెన్షన్ (డబ్ల్యూఎంఎన్సీ) పర్చేజింగ్ ను ఈ నెల 16 నుంచి 18 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరగనుంది. ఈ కన్వెన్షన్కు సంబంధించిన పోస్టర్ ను బంజారాహిల్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్ అండ్ నంకీన్ మ్యానఫ్యాక్చరర్స్ డైరెక్టర్ జనరల్ ఫిరోజ్ దీనిని ఆవిష్కరించి మాట్లాడారు. పండుగల సీజన్ కు ముందు దేశవ్యాప్తంగా తయారీదారులు, సరఫరాదారులు, రిటైలర్లను ఒకే వేదిక పైకి తీసుకురావడమే ఈ కన్వెన్షన్ లక్ష్యమని తెలిపారు. 'పర్ఫెక్ట్ స్టార్ట్ టుది ఫెస్టివ్ సీజన్' అనే పేరుతో నిర్వహిస్తున్న ఈ కన్వెన్షన్లో దేశవ్యాప్తంగా మిఠాయి, నంకీన్, బేకరీ, స్నాక్స్ రంగాలకు చెందిన తయారీదారులు, డిస్ట్రిబ్యూటర్లు, టెక్నాలజీ సంస్థలు, రిటైలర్లు పాల్గొననున్నట్లు వివరించారు.దేశంలోని రూ.1.5 లక్షల కోట్ల విలువైన మిఠాయి- నంకీన్ పరిశ్రమకు చెందిన అతిపెద్ద వ్యాపారాల్లో ఒక్కటైన వరల్డ్ మిఠాయి నంకీన్ కన్వెన్షన్ (డబ్ల్యూఎంఎన్సీ) పర్చేజింగ్ ను ఈ నెల 16 నుంచి 18 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరగనుంది. ఈ కన్వెన్షన్కు సంబంధించిన పోస్టర్ ను బంజారాహిల్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్ అండ్ నంకీన్ మ్యానఫ్యాక్చరర్స్ డైరెక్టర్ జనరల్ ఫిరోజ్ దీనిని ఆవిష్కరించి మాట్లాడారు. పండుగల సీజన్ కు ముందు దేశవ్యాప్తంగా తయారీదారులు, సరఫరాదారులు, రిటైలర్లను ఒకే వేదిక పైకి తీసుకురావడమే ఈ కన్వెన్షన్ లక్ష్యమని తెలిపారు. 'పర్ఫెక్ట్ స్టార్ట్ టుది ఫెస్టివ్ సీజన్' అనే పేరుతో నిర్వహిస్తున్న ఈ కన్వెన్షన్లో దేశవ్యాప్తంగా మిఠాయి, నంకీన్, బేకరీ, స్నాక్స్ రంగాలకు చెందిన తయారీదారులు, డిస్ట్రిబ్యూటర్లు, టెక్నాలజీ సంస్థలు, రిటైలర్లు పాల్గొననున్నట్లు వివరించారు.

# డేంజర్ మాల్స్

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రమాదకరంగా వస్త్ర దుకాణాలు
## అగ్నిమాపక చర్యలు శూన్యం
## అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది





**చంద్రుగొండ జులై 5 ప్రజబలం ప్రతినిధి :-** అందమైన వస్త్రాలు విక్రయించే దుకాణాలు, వినియోగదారులను ఆకట్టుకోవడానికి అత్యాధునిక వసతులతో ఆడంబరంగా షోరూమ్లను ఏర్పాటు చేస్తారు. మిరుమిట్లు కొలిపే విద్యుత్ కాంతులు, అద్దాల మిలమిలతో మెరిసిపోతుంటాయి. అయితే ఏదైనా ప్రమాదం జరిగితే బయటకు వచ్చేందుకు వీలుగా అగ్నిమాపక నిరోధక పరికరాలు ఏర్పాటు తూతూ మంత్రంగా ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది నియోజకవర్గాలలో భారీ ఎత్తున వస్త్రా దుకాణాలను బహుళ అంతస్తుల లో ఎటువంటి గాలి, వెలుతురు లేకుండా ఏర్పాటు చేస్తున్నారు.

నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం లో అయినా నిబంధనలకు విరుద్ధంగా వస్త్ర దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అందమైన వస్త్రాలను విక్రయించేందుకు షోరూమ్స్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో కొనుగోలుదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడ పనిచేసే సిబ్బందికి కూడా డ్రెస్ కోడ్ ఆకర్షణీయంగా రెడీ చేస్తున్నారు. ఇన్ని చేస్తున్నా ఏదైనా ప్రమాదం జరిగితే దాని నుంచి తక్షణం బయటపడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో నగరంలోని షాపింగ్ మాల్స్,అరకొర సౌకర్యాలే. ఉన్నాయనేది బహిరంగ రహస్యం. ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపిస్తే ఆ సమయంలో దుకాణంలో ఉన్న కొనుగోలు దారులను సురక్షితంగా బయటకు పంపే అత్యవసర మార్గాల ఏర్పాటును చాలా మాల్స్ పూర్తిగా మరిచి పోయాయనే చెప్పవచ్చు.

నిబంధనలు పాటించరు..

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి కోట్లాది రూపాయల వ్యయంతో దుకాణాలు ఏర్పాటుచేస్తున్నారు. నిత్యం కోట్లాది రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. అయినా ఇరుకు గదుల్లో, గాలి వెలుతురు లేని ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వెంటిలేషన్ లేకుండా అద్దాలతో చుట్టూ కప్పేసి కళ్లు మిరుమిట్లు గొలిపేరీతిలో విద్యుత్ దీపాలను ఇష్టానుసారం వాడుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం అధికమైన పవర్ అప్ అండ్ డౌన్స్ వచ్చి ఒక్కోసారి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం కూడా పొంచి ఉంది. ముఖ్యంగా నిర్మాణ సమయంలోనే అన్ని అంతస్తులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. అదేవిధంగా అత్యవసరంగా లోపల ఉన్న కొనుగోలుదారులను బయటకు పంపేందుకు అత్యవసర మార్గం తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇలా పది నుంచి 15 దాకా అగ్నిమాపక శాఖ నిబంధనలను తూ.చ. పాటించాల్సి ఉన్నా జిల్లాలోని పలు షాపింగ్ మాల్స్ వాళ్లు తూతూ మంత్రంగా అమర్చి మమ అనిపిస్తున్నారు. ఎవరైనా అధికారి ప్రశ్నిస్తే వారికి తృణమో.. ఫణమో అప్పగించి మిన్నకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా షాపింగ్ మాల్స్ నిర్వాహకులు వ్యవహరిస్తు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

ఒకటే దారి.. బయట పడేదెలా?

ఉమ్మడి ఖమ్మం జిల్లాల లో , సత్తుపల్లి, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, పాల్వంచ,మధిర, వైరా పట్టణాలలో పలు వస్త్ర దుకాణాలు నిబంధనకు నీళ్లొదిలాయి. చాలా మాల్స్లో, వస్త్ర దుకాణాల్లోకి లోపలికి వెళ్లేందుకు బయటకు వచ్చేందుకు ఒకటే మార్గం ఏర్పాటుచేశారు. అనుకోని సంఘటనలు జరిగితే ఎలా బయటపడాలన్నదానిపై దృష్టి సారించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వెలుగుజిలుగుల కోసం నిబంధనలు అన్నీ పక్కన పెట్టి అగ్గిపెట్టినా అన్నివైపులా మూసేసి ఎలివేషన్ కోసం, దాని సోకులు కోసం తాపత్రయపడుతున్నారన్నకానీ ప్రజల ప్రాణాలపై దృష్టి పెట్టడం లేదు. నగరం లోనూ ప్రమాద నివారణ చర్యలు శూన్యం...

నగరంలో షాపింగ్ మాల్స్ లో ఏదైనా ప్రమాదం జరిగితే భద్రత చర్యలు శూన్యంగా మారాయి. అగ్నిమాపక శకటాలు సైతం అక్కడకు వెళ్లి రక్షణ చర్యలు చేపట్టే అవకాశాలు కూడా లేవు. భవనం చుట్టూ ఎలాంటి మార్గాల్లేకుండా మూసి వేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు సంబందించిన పరి కరాలూ ఉన్నాయా అంటే ఎవరికీ జవాబే తెలియ ట్లేదు. మరోవైపు ఫైర్ అలారం కూడా ఏర్పాటు చేయడం లేదు. నిత్యం ప్రజల రాక పోకలతో రద్దీగా ఉండే రహదారిలో ఏర్పాటుచేస్తున్న షాపింగ్ మాల్లో ఎన్నింటికి అనుమతులు ఉన్నాయో తేట తెల్లం చేయాల్సిన అవసరం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే చుట్టు పక్కన భవనాలు, నివాస సముదాయాల్లోని ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది. అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇష్టానుసారం అనుమతులు ఇవ్వడం వల్ల షాపింగ్ మాల్స్ ఆడింది,ఆట పాడింది పాట అన్న చందంగా మారుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. వీటిపై అగ్నిమాపక శాఖ నగర లలో వస్త్ర దుకాణాలను తనిఖీ చేసి నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## తెలంగాణలో వైసీపీ జెండా రెపరెపలు.




**ఖమ్మం/తల్లాడ జూలై 8 ప్రజాబలం:**ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి జెండాలు రెపరెపలాడాయి. తల్లాడ పట్టణ పరిధిలోని స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రధాన కోడలికి ఇరువైపులా ఆంధ్ర ప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోలతో కూడిన పలు జెండాలు ఏర్పాటు చేసి వైసిపి నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలంగాణలో ఎటువంటి అధికారిక నాయకులు లేని రాష్ట్రంలో కూడా వైసిపి అభిమానులు భారీ సంఖ్యలో తన అభిమానాన్ని చాటుకొని జై జగన్ నినాదాలు చేశారు. అభిమానం అనేది ప్రాంతీయతకు చెందినది కాదు అని నిరూపించారు.

## అక్రమ ఎర్రరాయి తవ్వకాలపై పోలీసుల తనిఖీ
## అనుమతులు లేకుండా తవ్వితే కఠిన చర్యలు: డీఎస్పీ బి.సైదా



**జహీరాబాద్, జూలై 8 ప్రజాబలం ప్రతినిధి :** న్యాల్కల్ మండలంలోని గణేష్పూర్తో పాటు పరిసర గ్రామాల్లో ఎర్రరాయిని అనధికారికంగా తవ్వుతున్నారనే ఫిర్యాదులు రావడంతో, సంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారుల అభ్యర్థన మేరకు జహీరాబాద్ సబ్‌డివిజన్ డీఎస్పీ బి.సైదా బుధవారం పోలీసు సిబ్బందితో కలిసి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వ భూముల్లోనే కాకుండా ప్రైవేట్ పట్టా భూముల్లో కూడా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎర్రరాయిని తవ్వడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా ఎర్రరాయి తవ్వకాలతో పాటు అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి తవ్వకాల వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా ప్రజల భద్రత కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. తమ పరిసర ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు లేదా వాహనాల ద్వారా ఎర్రరాయి తరలింపు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తనిఖీల్లో జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జక్కుల హనుమంత్, హద్నూర్ ఎస్సై దోమ సుజిత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సూరత్ వరద బీభత్సం..
## 200 ఏళ్లలో నమోదైన రికార్డు

అహ్మదాబాద్ గుజరాత్లోని సూరత్ను భారీ వర్షాలు ముంచెత్తాయి. కామ్రేజ్లో 403 ఎంఎం, పల్సానాలో 357 ఎంఎం వర్షపాతం నమోదైంది. రూరల్ ఏరియాల నుంచి వరద పోటెత్తడంతో జనజీవనం స్తంభించింది. ప్రమాదాల్లో ఆరుగురు చనిపోగా, అధికారులు 2 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరో 72 గంటలు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### :: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 08 కలెక్టరేట్**బుధవారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

జిల్లాలో ఇప్పటివరకు 98.96 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, 25.79 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు.

ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, వివరాలు నింపే ప్రక్రియలో, ఓటర్ల నుంచి తిరిగి ఫారాలను స్వీకరించడం లో బీఎల్‌వోలకు రాజకీయ పార్టీల బీఎల్ఏలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

బీఎల్‌వోలు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తున్నారని తెలిపారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూలై 24న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, అనర్హుల పేర్లు తొలగించేలా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల సూపరింటెండెంట్ సలీం, డీటీ నితీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చాంద్ పాషా, బీజేపీ ప్రతినిధులు ఎస్. బలరాం, రవీంద్ర చారి, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి భూక్యా రాందాస్, సీపీఎం ప్రతినిధి రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జలాన్ మృతిపై గవర్నర్ సంతాపం



హైదరాబాద్, జూలై 8, 2026: గోరఖ్‌పూర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఓం ప్రకాశ్ జలాన్ మరణం పట్ల తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా సంతాపం వ్యక్తం చేశారు.

మంగళవారం అస్వస్థతకు గురైన ఓంప్రకాష్ జలాన్ ను అత్యవసర చికిత్స నిమిత్తం గురుగ్రామ్ లోని మెదాంత ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆయన మరణించారు.గోరఖ్‌పూర్‌లో మొట్టమొదటి రీబార్ ఫ్యాక్టరీగా పరిగణించబడే 'జలన్ కన్‌కాస్ట్' అనే రీబార్ తయారీ కర్మాగారాన్ని ఆయన నడిపేవారు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కూడా పాలుపంచుకున్నారు మరియు సామాజిక సేవకు గణనీయమైన కృషి చేశారు.ఓం ప్రకాశ్ జలాన్ కుటుంబ సభ్యులకు గవర్నర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దివంగత ఓం ప్రకాశ్ జలాన్‌ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని, ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత ములుగు ఆడబిడ్డ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలను విజయవంతం చేయగలరు

### ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 08 ములుగు** గురువారం 09 జులై రోజున ఉదయం 10:30 గంటలకు ములుగు జిల్లా లోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం అదేవిధంగా మన ప్రియతమ నాయకురాలు మన ఆడబిడ్డ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి జన్మదిన వేడుకలను నిర్వహించనున్నారు.

కావున జిల్లా,బ్లాక్,మండల, గ్రామ నాయకులు, చైర్మన్స్,సర్పంచులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రిక్ మీడియా పత్రికా సోదరులు,కార్యకర్తలు భారీ సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతూ

## హైదరాబాద్‌లో "డైలీ షటిల్స్" సేవలకు ఘన ప్రారంభం

### ఐటీ ఉద్యోగుల రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేసే వినూత్న రవాణా సేవ



హైదరాబాద్, జూలై 7: నగరంలో ఐటీ కంపెనీల ఉద్యోగుల రోజువారీ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా, సమయపాలనతో అందించేందుకు SMAAT Daily Shuttles Services Private Limited ఆధ్వర్యంలో ప్రారంభించిన Daily Shuttles సేవలను మంగళవారం హైదరాబాద్‌లోని JRC కన్వెన్షన్లో ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ హాజరై సేవలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ శ్రీ మధు యాష్కీ గౌడ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రవాణా, రోడ్లు ఙ భవనాల శాఖ) శ్రీ వికాస్ రాజ్, IAS, తెలంగాణ రవాణా కమిషనర్ శ్రీ కె. ఇలంబరితి, IAS, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. రమేష్, IPS, అదనపు రవాణా కమిషనర్ శ్రీ సి. రమేష్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, డైలీ షటిల్స్ ద్వారా హైదరాబాద్‌లోని వివిధ ఐటీ కారిడార్లకు ఉద్యోగులు ప్రతిరోజూ సౌకర్యవంతంగా, సమయానికి, ట్రాఫిక్ ఒత్తిడి లేకుండా ప్రయాణించేలా ప్రత్యేక బస్సు సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవల ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గడంతో పాటు ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం తగ్గించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

అత్యాధునిక సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, సమయపాలన, సౌకర్యవంతమైన సీటింగ్, డిజిటల్ బుకింగ్ వంటి ప్రత్యేకతలతో ఉద్యోగులకు నాణ్యమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

పర్యావరణ హితమైన, స్మార్ట్ నగర రవాణా వ్యవస్థ అభివృద్ధికి డైలీ షటిల్స్ ఒక కొత్త అడుగుగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభినందించారు. Ph: 81210 98787

## ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చెయ్యండి.

### సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై08 ప్రజాబలం:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం, జగన్నాథపురం గ్రామంలో ఈనెల 10వ తారీకు శుక్రవారం నాడు మధ్యాహ్నం 2:30 గంటలకు జరిగే రైతు ఆశీర్వాద సభ కార్యక్రమం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి,జిల్లా మంత్రివర్యులు తుమ్మల, పొంగులేటి రాష్ట్ర మంత్రివర్యులు పాల్గొంటున్నారు. కావున ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి రైతులు, కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్, నాయకులు పాల్గొని భారీ విజయవంతం చేయగలరని ప్రజలకు పిలుపునిచ్చారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ప్రతినిధి ప్రజాబలం జూలై 8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, ప్రజా సంక్షేమ పాలనకు వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకుడు చల్లగుళ్ల నరసింహారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి, విగ్రహానికి నివాళులర్పించారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**° డిఎస్ యూ జిల్లా సహాయకార్యదర్శి శశి కిరణ్**

**పాఠశాలను మూసివేతని ఆపాలి**

**సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**ఖమ్మం/తల్లాడ ప్రతినిధి జూలై08 ప్రజాబలం:** క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాల, తల్లాడ వద్ద విద్యార్థులతో కలిసి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న చేపట్టనున్న దేశవ్యాప్త విద్యా బంద్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పిడిఎస్ యూ జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




నేడు తెలంగాణలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలు కొనసాగుతున్నాయనీ,ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో వేలాది ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, సరిపడా బోధనా సిబ్బంది లేక విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయనీ, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను దోచుకుంటున్నాయనీ, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టులు బలవంతంగా విక్రయిస్తూ వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాయనీ, ప్రభుత్వం ఈ దోపిడీని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందనీ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, భద్రత, తగిన వసతులు కల్పించాలనీ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనీ, ఎన్ఈపీ-2020 పేరుతో విద్యను మరింత కార్పొరేటీకరించే విధానాలను నిలిపివేయాలన్నారు.

ఈ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుక.

### హాజరైన రైతు సోదరులు, అభిమానులు.



**ఖమ్మం/తల్లాడ ప్రతినిధి జూలై08 ప్రజాబలం:** బుధవారం నాడు తల్లాడ పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు రైతు సోదరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పాలిటి పెన్నిధి, ప్రజా హృదయ నేత, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారి సేవలను స్మరించుకుంటూ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన అనేక ప్రజాహిత పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. రాజశేఖర్ రెడ్డి చూపిన సేవా మార్గం, మానవత్వం ప్రజల పట్ల అంకితభావంతో ఎల్లప్పుడూ మాకు స్ఫూర్తిదాయకం అని రాజశేఖర్ రెడ్డి ఆశయాలను స్మరిస్తూ, ప్రజాసేవే పరమావధిగా భావించి ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజానీకానికి సీట్లు పులిహోర, కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు రాజశేఖర్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై08 ప్రజాబలం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజా హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని 16వ డివిజన్, 7వ డివిజన్లతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బోడా మంగీలాల్, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, నాయకులు కల్లెం వెంకట్ రెడ్డి, బండి జగదీష్, డివిఆర్ బాబు, మద్ది మల్లారెడ్డి, పుల్లయ్య, లింగాల రవికుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, మందడపు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, భీమనాథుల అశోక్ రెడ్డి, కొప్పెర ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, షేక్ ఇమామ్, చింతమల్ల గురుమూర్తి, బోడా శ్రావణ్ కుమార్, తాళ్లూరి రాము, చంద్రు నాయక్, బాణోతు దివ్య, బట్టపోతుల సతీష్, చల్లా కృష్ణారెడ్డి, హారిక నాయుడు, మొగిలిచర్ల సైదులు, ఎయిర్‌టెల్ నర్సింహారావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, ఆటోప్రసాద్, నాగరాజు, విప్లవ్ కుమార్, మద్ది వీరారెడ్డి, వెంపటి రవి, పంతులు నాయక్, చింతమల్ల రవి, బండి సతీష్, కన్నెటి అనిల్, తంబి, కరాటే వేణు, ఉపేందర్, రాజు, తిరుపతమ్మ, రుడావత్ రమాదేవి, కన్నెగంటి రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటు నమోదుకు కృషి చేయాలి: ఎం.జి. రాములు



**జహీరాబాద్, జూలై 8 ప్రజా బలం ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.జి. రాములు పిలుపునిచ్చారు. బుధవారం మల్చెల్మ తాండా, మదులై తాండాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మల్చెల్మ తాండా సర్పంచ్ కిషన్ చవాన్‌తో పాటు తాండా నాయకులు ఎం.జి. రాములను శాలువాతో సన్మానించారు. అనంతరం రాములు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చైతన్యం కల్పించాలని సూచించారు. నింపిన దరఖాస్తు ఫారమ్‌లను సంబంధిత బీఎల్ఓలకు వెంటనే అందజేయాలని కోరారు. ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్థాయిలో చురుగ్గా పనిచేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మల్చెల్మ తాండా సర్పంచ్ కిషన్ చవాన్, ఉప్ప సర్పంచ్ శ్రీనివాస్ బాణౌత్, మదులై తాండా సర్పంచ్ రూపలీభాయ్ చంద్రపవర్, ఉప్పా సర్పంచ్ ప్రేమ్ సింగ్, హుగ్గెల్లి మాజీ సర్పంచ్ కిషన్ రాథోడ్, మొగులన్న, ధర్మ, శివరామ్, రామ్‌శెట్టి, కిషన్, సోమ్లా, గోపి, రామ్‌సింగ్, జైసింగ్, దశరథ్, రాము రాథోడ్, పరశురాం, సంతోష్, సంజీవ్, పూల్‌సింగ్, తులసీభాయ్, లక్ష్మీభాయ్, నాగు బాణౌత్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ రిలే నిరాహార దీక్షలు.



**సత్తుపల్లి ప్రతినిధి జూలై08 ప్రజాబలం :** సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 9:25 గంటల నుంచి అధికారులు దీక్షా శిబిరంలో కూర్చొని తమ నిరసనను కొనసాగించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జీతాల అప్‌గ్రేడేషన్‌తో పాటు పీఆర్‌పీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈరోజు జరిగిన రిలే నిరాహార దీక్షల్లో కె.వి. అనిల్ కుమార్ (ఎస్ఈ, జేవీఆర్‌వోసీ సీపీ), డి. సూర్య ప్రకాష్ (ఎస్ఈ, కిష్టారం ఓసీ సీపీ), యు. సాయి శ్రవణ్ (డిప్యూటీ ఎస్ఈ, జేవీఆర్‌వోసీ సీహెచ్‌పీ) పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## వైఎస్సార్ కు షర్మిల నివాళులు

కడప ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద ఏపీసీసీ ఛీఫ్ షర్మిల నివాళులు అర్పించి, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. షర్మిల మాట్లాడుతూ. కాలం మారినా తెలుగు నేలపై నాన్నది ఎప్పటికీ చెరగని సంతకం. మరణం లేని మహానాయకుడు జూఖీ. సంక్షేమానికి, అభివృద్ధికి శాశ్వత చిరునామా జూఖీ. రాజశేఖర్ రెడ్డిని స్మరించుకుంటున్న కోట్లాది తెలుగు ప్రజలకు రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు చెప్తున్నానని అన్నారు.

## ఘనంగా మాజీ ఉమ్మడి ఆంధ్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

### బివైఎస్సార్ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు

### ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్: ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జులై 08**సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి

వైఎస్సార్ ఆశయ సాధనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, పైడాకుల అశోక్ ఇర్సవడ్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

బిఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..

బిఅనంతరం ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుఇరుసవడ్ల వెంకన్న మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన గొప్ప నాయకుడని అన్నారు. రైతుల కోసం ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 104 వైద్య సేవలు, ఇందిరమ్మ గృహాలు, జలయజ్ఞం, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన




అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ సంక్షేమ పాలనకు కొత్త దిశానిర్దేశం చేసిన మహానేతగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు...

ఈ కార్యక్రమంలో ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ తాజుద్దీన్ , ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్,జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మాజీ జడ్పీటీసీ ఎండీ వలియాభి సలీం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు,టౌన్ అధ్యక్షులు కే రంజిత్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్,మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ రెడ్డి,సర్పంచ్ గద్దల నవీన్,సర్పంచ్ కావేరి అర్జున్,టౌన్ అధ్యక్షులు కే రంజిత్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,వార్డ్ మెంబెర్స్ ఉమ్మగాని రమేష్,నగవత్ కిరణ్, గండేపెల్లి సత్యం,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,కూరపాటి వేణు,సునార్కని శ్రీనివాస్,వెలగందుల మాధవ్,దుర్గం కొమరయ్య, బత్తుల సంపత్,గార మహేష్, నీలం శ్రీనివాస్, అత్కూరి ఎల్లయ్య, రాంబాబు,హరికృష్ణ, సంబశివారావు,రిజ్వాన్, ఇర్సవడ్ల కిరణ్,కందుకూరి రతన్,ఆకుదారి గంగాధర్,జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## రాజన్న మీ సేవలు చరిత్ర లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరువలేనివి..

### జననేత వైస్సార్ గారికు ఘన నివాళ్లు తెలిపిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 08 ములుగు** బుధవారం రోజున హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపఠనికి పూలమాల ఢ పుష్పలు వేసి ఘన నివాళ్లు తెలిపిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఢ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..

జననేత ప్రజాకర్షణ నేత రూపాయి డాక్టర్ గా పేరుగాంచిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైయస్ రాజశేఖరరెడ్డి గారి జీవితం ఎందరికో ఆదర్శం అయన తొలిసారిగా 1949 లో శాసనసభ సభ్యులు గా విజయం సాధించారు మొత్తం గా 6 సార్లు పులివెందుల ఎమ్మెల్యే గా 4 సార్లు కడప ఎంపీ గా విజయం సాధించారు 1980- 83 వరకు మంత్రి, 1999- 2004 వరకు శాసనసభ ప్రతిపక్షనేత గా పనిచేసిన వైస్సార్ 2003 సంవత్సరం లో రాజీవ్ పాదయాత్ర ప్రారంభించి సుమారుగా 1,500 వందల కిలోమీటర్లు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని ఎలక్షన్స్ లో అపూర్వ విజయం సాధించి అధికారం లోకి తెచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి ముఖ్యమంత్రి గా అయ్యారు, అదేవిధంగా వారి హయాంలో ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకులు డాక్టర్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా అయినా వెంటనే రైతన్న లకు ఉచిత విద్యుత్ ఫైల్ పైన సంతకం చేసిన సంఘటన గుర్తుచేస్తూ అదేవిధంగా, ఉచిత విద్యుత్ తో పాటు గా, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఫీజ్ రియింబరెస్మెంట్,జలయజ్ఞం, 108 అంబులెన్స్, 102, 104 మొబైల్ యూనిట్ ద్వారా గ్రామంలో ఉచిత వైద్యం, పావలా వడ్డీ కే ఋణం, పేదవాళ్ళ కోసం ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డు లకు రెండు రూపాయలకే కీలో బియ్యం,మైనారిటీ లకు 4% రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా వైస్సార్ ది దురదృష్టవశాత్తు 2009 సెప్టెంబర్ 02 వ తారీకు నాడు రచ్చబండ కార్యక్రమం కు వెళ్లి నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదం లో వారు మరణించడం బాధకరం అని మంత్రి సీతక్క తెలిపారు ఈ కార్యక్రమం లో.. తాడ్వాయి మండల మాజీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ గారు,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్ గార్ల తో పాటు గా తదితరులు పాల్గొన్నారు..

## మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం: తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

### సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, జూలై 8:మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు చట్టాన్ని అమలు సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' సమగ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు.




తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని శ్రీనివాసరావు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో, ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.

నషా ముక్త్ భారత్ అభియాన్ మూడు ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి పనిచేస్తుందని శ్రీనివాసరావు వివరించారు. డ్రగ్స్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, వ్యసనపరులకు విముక్తి కలిగించి పునరావాసం కల్పించడం ఇందులో ప్రధానమైనవని పేర్కొన్నారు. మాదకద్రవ్య రహిత భారత స్వప్నాన్ని సాకారం చేసేందుకు పౌరులంతా అప్రమత్తంగా ఉంటూ, డ్రగ్స్ వ్యతిరేక చర్యలకు చురుగ్గా మద్దతు ఇవ్వాలని కోరారు.

అంతకుముందు పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కట్టుబడి ఉందని చెప్పారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. అవగాహన, నివారణ, సరైన నిర్ణయాలు తీసుకోవడమే డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలని ఆమె పేర్కొన్నారు. వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలిచి, వారు గౌరవప్రదంగా తిరిగి సమాజంలో కలిసిపోయేలా సహాయం చేయాల్సిన ప్రాధాన్యతను ఆమె గుర్తుచేశారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు, కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు.

ఈ ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని, ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని వక్తలు కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల ఎవాల్యుయేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్టా, అధ్యాపకులు, విద్యార్థులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాణంలో యువ ఇంజినీర్లదే కీలక పాత్ర: గవర్నర్



హైదరాబాద్, జూలై 8, 2026 : అభివృద్ధి చెందిన భారత్--2047 లక్ష్య సాధనలో యువ ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉపాధి కల్పించే వారిగా, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కర్తలుగా ఎదగాలని తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

గండిపేటలోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) 6వ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . 2026 సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థులందరికీ గవర్నర్ అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా గవర్నర్ అధ్యాపకులు , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు .

స్నాతకోత్సవం అంటే డిగ్రీలు అందజేయడం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తు నిర్మాణ బాధ్యతలను యువతకు అప్పగించే పవిత్ర ఘట్టమని పేర్కొన్నారు.

తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి సాంకేతికత, పరిశోధన, స్టార్టప్‌లు, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా ఎదిగిందని గవర్నర్ అన్నారు. ఐటీ, ఏరోస్పేస్, బయో-ఫార్మా వంటి రంగాల్లో యువతకు అపార అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సరైన సమయంలో సరైన ప్రదేశం నుంచి పట్టభద్రులవుతున్నారని తెలిపారు.

కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధన, హరిత శక్తి వంటి రంగాల్లో దేశం వేగంగా ముందుకు సాగుతోందని, ఉన్నత జ్ఞానంతో పాటు విలువలు, నైతికత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిత్వమే నిజమైన విద్య ఫలితమని ఆయన అన్నారు.

యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండి "నశాముక్త్ భారత్" నిర్మాణానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని గవర్నర్ పిలుపునిచ్చారు. జీవితాంతం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని, అపజయాలను విజయానికి మెట్టుగా భావించాలని, తల్లిదండ్రులు, గురువుల త్యాగాలను గౌరవిస్తూ సమాజానికి సేవ చేయాలని సూచించారు.

## గురుకుల కళాశాలలో విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలు ఘనంగా నిర్వహణ



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 8 ప్రజాబలం:** పెనుబల్లి మండలం ఆదవిమల్లెలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థి కౌన్సిల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, వివిధ హౌస్‌ల కెప్టెన్ల ఎన్నిక కోసం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆదేశాల మేరకు బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించారు.




భావి ఓటర్లలో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు కళాశాల ప్రాంగణంలోనే మాదిరి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది విధులు, బ్యాలెట్ ద్వారా ఓటింగ్, ఓట్ల లెక్కింపు తదితర ఎన్నికల ప్రక్రియను విద్యార్థులకు ప్రత్యక్షంగా నిర్వహించి చూపించారు.

ప్రతి విద్యార్థి తన ఓటు విలువను తెలుసుకుని బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. విజయకుమారి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను ఆమె అభినందించడంతో పాటు విజేతలైన విద్యార్థి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి – బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**జహీరాబాద్, జులై 8 ప్రజాబలం ప్రతినిధి ప్రజాబలం ప్రతినిధి:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. జహీరాబాద్‌లో బుధవారం నిర్వహించిన బీజేపీ జహీరాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఇతర అభ్యంతరాల పరిష్కారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని, పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, నౌబాద్ జగన్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ఓటరు నమోదు ప్రక్రియలో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, సుభాష్ రెడ్డి, సుదీర్ బండారి, బీజేపీ, బీజేవైఎం సీనియర్ నాయకులు, నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి వేముల ప్రశాంత్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కన్నెపల్లి పంప్ హౌస్లో 92 మీటర్ల వద్ద నీళ్లు ఉంటే లిఫ్ట్ చేసే అవకాశం ఉంటుంది. కానీ ఇప్పుడు 102 మీటర్ల వద్ద నీళ్లు ఉన్నాయి. గోదావరిలో నీళ్లు లేకపోయినా, ప్రాణహిత నది కలిసే చోటు నుంచి తీవ్ర వరద ప్రవాహం ఉంది. ప్రాణహిత నది నుంచి ఏ కాలంలో అయినా నీళ్లు తీసుకునే అవకాశం ఉంటుంది కాబట్టే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఈ విధంగా నిర్మించారు. బీఆర్ఎస్ పార్టీ మీద కోపంతో అసలు నీళ్లే లేవని చెప్పి రైతులను ఆగం చేయడం సరికాదని అన్నారు.

ఇప్పటికైనా కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి నీళ్లు లిఫ్ట్ చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించండని అన్నారు.

## నిరంజన్ కుటుంబానికి సోనూ సూద్ పరామర్శ

హన్మకొండ ప్రాణాంతక వ్యాధితో మృతి చెందిన చిన్నారి నిరంజన్ మృతదేహాన్ని ప్రముఖ నటుడు సోనూ సూద్ వీడియో కాల్ ద్వారా చూసి నివాళి అర్పించారు. గతంలో నిరంజన్ ముంబైకి వెళ్లి సోనూ ను కలిశాడు. పవన్ కళ్యాణ్ అభిమాని అయిన నిరంజన్.. సోనూ అంటే నాకిష్టం అని చెప్పేవాడని.. గతంలో ముంబై వెళ్లి సోనూ సూద్ ను కలిశాడని చిన్నారి తండ్రి చెప్పారు. నిరంజన్ తల్లిదండ్రులతో వీడియో కాల్ లో మాట్లాడి ఓదార్చిన సోనూ సూద్.. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com